LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTE

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్క్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 14 5.4.2002 శుక్రవారం 12 పేజీలు వెల : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

నక్సల్స్ హిట్‌లిస్ట్‌తో ఒకమెట్టు విలువ పెరిగితే, ఈ బదలీతో పదిరెట్లు ప్రతిష్ట పెరిగింది!

రాజకీయ హిట్‌లిస్ట్‌లో నెల్లూరు ఎస్.పి.

- అసమ్మతి ఎమ్మెల్యేల పంచకాన్ని అనునయించడమే కారణం.
- రౌడీలు, గూండాలు, దొంగలకు సంపూర్ణ స్వేచ్ఛా ప్రదానం.

నెల్లూరు ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డిని అకస్మాత్తుగా బదలీ చేశారు. నిన్న (4తేది) సాయంత్రం, అసుర సంధ్యవేళ బదలీ ఉత్తర్వులపై సంతకం పెట్టారు హోం మంత్రి. రెండు రోజులక్రితం ఈ ఫైల్ నడక మొదలు పెట్టింది. సిఎం, డిజిపి, ఇంటలిజెన్స్ ఐజి తదితరులు రాష్ట్రంలో ఎస్పిల బదలీలపై చర్చలు జరిపారు. అందులో కర్నూలు, నెల్లూరులది ప్రత్యేక ప్రస్తావన. వీరిద్దరూ ఉద్దండ పిండాలు. పోలీసు వ్యవస్థలో రాజకీయ జోక్యం సహించని నిప్పు కణికలు. ఎప్పటి నుంచో వీరి స్థానచలనం కోసం చకోర పక్షుల వలె ఎదురు చూస్తున్నారు - ఆయా జిల్లాల తెలుగునేతలు.

శ్రీనివాసరెడ్డి గారు నెల్లూరు వచ్చి ఏడాదిన్నర కూడా కాలేదు. 2000 సంవత్సరం అక్టోబరు 12తేది ఛార్జితీసుకున్నారాయన. సాధారణంగా ఎస్పిలను కనీసం మూడేళ్లపాటు ఒకే చోట కుదురుగా వుంచడం ఆనవాయితీ. కానీ శ్రీనివాసరెడ్డి వచ్చిన రోజు నుంచే జిల్లా తెలుగునేతలకు వంటి మీద తేళ్లూ, జెర్రులు ప్రాకుతున్న ఫీలింగ్! వారి తప్పు ఎంత మాత్రం లేదు అందులో; పాత ఎస్పి నరసయ్య అప్పటి వరకు పచ్చచొక్కా కన్పడితే భయంతో ఉలిక్కిపడేవాడు; పోలీసు టోపీని, లాఠీని పాదాల చెంత వుంచి భక్తితో ప్రణమిల్లేవాడు. ఆ సుఖం మరిగిన



జీవాలకు, శ్రీనివాసరెడ్డి పని తీరుతో

కొరవ 7వ పేజీలో

రత్నం రెసిడెన్షియల్ హైస్కూల్

RATNAM EDUCATIONAL COMPLEX

పిడతాపోలూరు, నెల్లూరు జిల్లా. ఫోన్స్ : 374576, 336767, 321818

TALENT TEST - 2002

EXAMINATION DATE
05.05.2002

EXAMINATION TIME
9 am to 12 noon

1. 6, 7, 8వ క్లాసులకు "TALENT TEST" జరుగును. ప్రతి క్లాసులో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారు చదువబోవు క్లాసు నుండి 10వ తరగతి వరకు హాస్టలు, మెస్ వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును.
2. **పరీక్షా విధానము :** 6, 7, 8వ క్లాసులకు వరుసగా 5, 6, 7వ క్లాసుల Maths and General Science Subjectsలో Objective Typeలో ఇంగ్లీషు మీడియంలో మాత్రమే పరీక్ష జరుగును.

పరీక్ష జరుగు స్థలము: కోరా డే కాలేజి, సరస్వతినగర్, నెల్లూరు

- 9వ క్లాసు TALENT TESTలో మొదటి 5 ర్యాంకుల విద్యార్థులకు హాస్టలు వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును. తరువాతి 5 ర్యాంకుల విద్యార్థులు సగము ఫీజు చెల్లించవలెను.
- 10వ క్లాసు TALENT TESTలో మొదటి 10 ర్యాంకుల విద్యార్థులకు హాస్టలు వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును. తరువాతి 10 ర్యాంకుల విద్యార్థులు సగము ఫీజు చెల్లించవలెను.
- **పరీక్షా విధానము :** 9, 10వ క్లాసులకు వరుసగా 8, 9వ క్లాసుల Maths, General Science, Social Studies and English Subjectsలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో పరీక్ష జరుగును.

పరీక్ష జరుగు స్థలము: రత్నం జూనియర్ కాలేజి, హరనాథపురం, నెల్లూరు

గమనిక : పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోతో వివరాలు పంపి 1.5.2002 తేది లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను.

వివరములకు **రత్నం కోచింగ్ సెంటర్,** హరనాథపురం, నెల్లూరు నందు సంప్రదించండి.

K. Venugopal
Director

Your Victorious Rank - Sure in our hands

K.V. Ratnam
Managing Director

అల్లూరు పనికి ఆహారంలో తెలుగునేతల స్వాహా విహారం

జిల్లాలో పనికి ఆహారం పథకం తెలుగుదేశం నేతలకు పని కల్పించే పథకంగా మారిపోతున్నది. ఎమ్మెల్యేలు, వారి అనుచరులు దీన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ ధనాన్ని పటిక బెల్లంవలె ఆరగిస్తున్నారు. గతంలో జన్మభూమిలో జరిగిన దోపిడీ కంటే రెట్టింపుగా వుందిప్పటి పరిస్థితి. తెలుగుదేశం ఎమ్మెల్యేలున్న నియోజక వర్గాలలో పచ్చ చొక్కా వేసుకొన్న ప్రతివాడి పంటా పండిపోయినట్లే లెక్క. ఏ పనికి ఎస్టిమేషన్ లేదు, అధ్యయనం లేదు, పర్యవేక్షణ లేదు, అధికారుల ప్రమేయమే లేదు. ఎమ్మెల్యే సిఫార్సు చీటీ పట్టుకొని కలెక్టర్ వద్దకు వెళ్లడం, బియ్యం తీసుకోవడానికి ఉత్తర్వులు పొందడం జరిగిపోతున్నది. లక్ష, రెండు లక్షల అంచనాతో వందలాది పనులు సృష్టింపబడుతున్నాయి. ఆరగింపు జరిగిపోతున్నది.

తతిమా ఎమ్మెల్యేలు సరే - తినడం, తిన్పించడం నిత్యకృత్యం; రాజకీయాలలో అవినీతికి పాల్పడని, స్వలాభం చూసుకోని నిజాయితీపరులైన ఆదాల ప్రభాకరరెడ్డి వంటి శాసన సభ్యులు సైతం తమ అనుచరుల వత్తిడితో ఈ అక్రమాలను ప్రోత్సహించడం చూస్తేనే ఆవేదన కల్గుతున్నది. పనికి ఆహార పథకం పని తీరు ఎట్లా వుంది అన్నది అర్థం చేసుకోవడానికి అల్లూరు, సర్వేపల్లి నియోజకవర్గాలలో జమీన్‌రైతు ప్రతినిధులు జరిపిన సర్వేలో కరుపుమండే నిజాలు వెలికి వచ్చాయి.

అల్లూరు మండలంలో బడా బడా భూస్వాములకు ఈ పథకం బంగారు గ్రుడ్లు పెట్టే బాతు వలె మారిపోయినట్లుంది. అల్లూరు ఉపసర్పంచ్ మేడా అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లంపాటి సీతారామిరెడ్డి, మోపూరు రైతు పెద్ద కె.రంగారెడ్డి, పెద్ద కాంట్రాక్టరు మేడా పాండురంగారెడ్డి తదితరులు మొత్తం నిధులను తమలో తాముగా వాటాలు పంచుకున్నారు. తొలివాటాగా వీరికి తలా పాతిక లక్షల బియ్యం అందజేశాడు ప్రభాకరరెడ్డి - వాటిని శుభ్రంగా ఆరగించేశారు వారు. ఒక్కగా నొక్క పనిని మచ్చుకు కూడా పూర్తి చేయలేదు.

కొరవ 11వ పేజీలో



హైదరాబాద్‌లోని యూనిఫిర్డ్ కౌన్సిల్ జాతీయస్థాయిలో నిర్వహించిన టాలెంట్ పరీక్షలో నెల్లూరు ఎస్.ఆర్.కె. స్కూల్ విద్యార్థులు వీళ్లని అత్యధిక మార్కులు సాధించినందుకు స్కూల్ కరెస్పాండెంట్ కృష్ణమూర్తికి అవార్డు ప్రధానం చేస్తున్న పాఠశాల విద్యాశాఖమంత్రి మండవ వెంకటేశ్వరరావు.

సిఎల్‌పి, పిసిసిల పెత్తనం పల్చన చేయనేనా సూపర్ కమిటీ?

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి ఏడుగురు సీనియర్ నేతలతో ఒక కమిటి వేయాలని అధిష్టానం చేసిన నిర్ణయం పార్టి వర్గాలలో సంచలనం సృష్టిస్తున్నది. రాష్ట్ర స్థాయి నేతలతో 4తేది ఢిల్లీలో జరిపిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి సమాపేశాలు, సదస్సులు జరపడమే అరుదైన విషయం. ఢిల్లీ సదస్సు కాబట్టి సిఎల్‌పి, పిసిసి నేతలు కూడా కొత్త పద్ధతులు పాటించారు. రాజశేఖరరెడ్డి గారు రానున్న రెండున్నరేళ్లలో సిఎల్‌పి తరఫున చేపట్టబోయే కార్యక్రమాలను సూచిస్తూ - ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించారు. పిసిసి అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ రావు కంప్యూటర్ స్లైడ్స్‌తో మోడర్న్ ప్రెజెంటేషన్ చేశారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కూడా నివేదికలు సమర్పించారు.

సదస్సులో చర్చలు వేడివేడిగా జరిగినట్లున్నాయి. సిఎల్‌పి నేతలు చంద్రబాబుతో కుమ్మక్కై శాసనసభలో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నారని కొందరు ఘాటుగా విమర్శిస్తే; పనీ పాటాలేని నేతలు ఢిల్లీకి వచ్చి లేనిపోని చాడీలు చెప్పి; సిఎల్‌పి, పిసిసిలను చులకన చేస్తున్నారని మరికొందరు విరుచుకపడ్డారు. దాదాపు ఆరుగంటల సేపు ఈ వాదనలు విన్న కేంద్ర పెద్దలు - సదస్సులో మౌనంగా వుండి, ఆ తర్వాత ఏడుగురు సభ్యుల సూపర్ కమిటీ ప్రకటన చేయడం అందరినీ విస్మయ పరచింది.

రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నడిపించడానికి సిఎల్‌పి, పిసిసి యంత్రాంగాలున్నప్పుడు మరొక కమిటీ దేనికన్నది ప్రశ్న. ఈ కమిటీ ఏర్పడితే ఈ రెండు పార్టీ సంస్థలు నిర్వీర్యమైపోతాయి. కార్యక్రమాల నిర్ణయం వాటి నుంచి కమిటీకి సంక్రమిస్తుంది. ఎన్నికల వంటి ప్రత్యేక సందర్భాలలో విస్తృత పరిశీలన కోసం కమిటీ నియామకాలు జరపడం సహజం. కాని ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితి లేదు. సిఎల్‌పి నేత రాజశేఖరరెడ్డి, పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణ రావుల పట్ల విశ్వాసం లేకనే, వారి పెత్తనాన్ని పల్చనచేయడానికి సూపర్ కమిటీ నిర్ణయం తీసుకున్నారని ఒక వర్గం వాదన. సాధారణంగా ఇటువంటి సంఘటనలపై రాజశేఖరరెడ్డి స్పందన వెంటనే వెలికి వచ్చేస్తుంది. ఎందువల్లనో ఈ విషయంలో ఆయన మౌనం పాటిస్తున్నారు. పిసిసి నేత ఏమను కొంటున్నారో తెలుసుకోవాలనే కుతూహలం మాత్రం ఎవరిలోనూ లేదు. రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో ఆయన ఒక జోకర్ వలె మారిపోయాడు. ఎప్పుడేమి మాట్లాడుతాడో తెలియదు, ఏమి చేస్తాడో అసలే తెలియదు. అంతా అయోమయం, అగమ్యగోచరం. ఆయన సమర్థతపై ఢిల్లీ

కొరవ 11వ పేజీలో

రైతుల మీద దయపెట్టేట్లున్నాడు సి.ఎం.!

కరెంట్ ఛార్జీల పెంపకంపై ప్రతిపక్షాలు తలపెట్టిన ఉద్యమం మెల్లమెల్లగా వేడెక్కుతున్నది. పలు జిల్లాలలో కాంగ్రెస్, సిపిఎం కార్యకర్తలు, నేతలు కొంచెం నిదానంగానే అయినా ధర్నాలు, ప్రదర్శనలతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక్క కరీంనగర్‌లో మాత్రమే పోలీసులు దుడుకుగా వ్యవహరించారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు గాయాలు తగిలాయి.

అయితే ముఖ్యమంత్రి మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ వెనక్కు తగ్గే సూచనలు కన్పించడం లేదు. 90 మంది ఎమ్మెల్యేలు సామూహికంగా నిరాహార దీక్ష చేపట్టినా లెక్కచేయని చంద్రబాబుకు జిల్లాలలో జరిగే నిరసన ధర్నాలు ఒక లెక్కా? పక్కా? రానున్న రెండున్న రేళ్లలో ఏ ఎన్నిక లేదు కాబట్టి, ఇప్పుడు ఎవరెంత గందరగోళం సృష్టించినా అప్పటికి జనం మర్చిపోతారన్నది ఆయన ప్రగాఢ నమ్మకం. అందువల్ల ఉరేగింపులు, ఉద్యమాల పట్ల పెద్దగా శ్రద్ధ పెట్టవలసిన అవసరం లేదని పోలీసు అధికార్లకు ఆదేశాలు జారీ చేశారట. అరచి, అరచి ప్రతిపక్షాలే అలిసి పోతాయన్నది ప్రభుత్వం అంచనా.

అయితే వ్యవసాయ రంగంలో పెంచిన కొద్దిపాటి ఛార్జీలను ఉపసంహరించమని తెలుగుదేశం మంత్రులే తమ నాయకుడిపై వత్తిడి తెస్తున్నారు. ఇప్పటికే రైతులలో పార్టీ పట్ల అసంతృప్తి, అసహనం పెరిగిపోతున్నాయి. పులిమీద పుట్రవలె ఈ ఛార్జీల పెంపకం వారిపై పడింది. అసలే గిట్టుబాటు ధరలు లేక, పండించిన పంటకొనే దిక్కులేక అల్లాడి పోతున్న రైతాంగం కరెంట్ ఛార్జీల పెంపకాన్ని సహించే పరిస్థితి కన్పించడం లేదు. కరెంట్ కోత, లో ఓల్టేజి సమస్యలను నివారించలేని ప్రభుత్వ అసహాయత కూడా రైతులను అసంతృప్తికి గురిచేస్తున్నది. రైతాంగాన్ని పార్టికి దూరం చేసుకొంటే ముందు ముందు చాలా ప్రమాదమన్నది తెలుగునేతల భయం. అందువల్లే వారు వ్యవసాయ వాడకంపై పెంచిన ఛార్జీలను తగ్గించమని ముఖ్యమంత్రిని వత్తిడి

కొరవ 6వ పేజీలో

ఆరోగ్యమే మహాభాగ్యం - అందరికీ కావాలి దంత సౌభాగ్యం

కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆకాంక్ష!

మనిషికి శక్తినిచ్చేది ఆహారమైతే, ఆ ఆహారాన్ని అందించేందుకు దంతాలే ముఖ్య సాధనాలు. అందుకే దంత సంరక్షణ ఎంతో అవసరం. పిప్పి పళ్ళు, నోటి క్యాన్సర్ వంటి అనారోగ్యాలను, భయంకరమైన, ప్రాణాంతక వ్యాధులను నివారించుకోవాలంటే దంతాల సంరక్షణ తప్పనిసరి. వ్యాధి వచ్చాక ఇబ్బందులు పడేదానికన్నా, అలాంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మరోవైపు దంతవైద్యం వ్యయభరం అవుతోంది కూడా. ఈ నేపథ్యంలో దంతవైద్యంలో అత్యాధునిక వైద్యవిధానాలు అవలంబిస్తూ అది సందర్భంలో దంత రోగులకు వీలైనంత సేవలందించాలనే లక్ష్యంతో మీ చెంతకు వచ్చింది

కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్

మానవసేవే మాధవసేవ

మానవసేవే మాధవసేవ అనే సదాయంతో, నెల్లూరులోని స్టెల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల - కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో దంత రోగుల చికిత్సలకు అయ్యే ఖర్చులో సగం ఖర్చును రోగులు భరిస్తే, మిగిలిన సగం ఖర్చును కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భరించడానికి నిర్ణయించింది. దంతాలు పూర్తిగాకాని, కొన్ని మాత్రమేగాని లేనివారికి కృత్రిమంగా కట్టుడు పళ్ళను రూ.1,000/-లకు ఎత్తుపళ్ళు, వంకర పళ్ళు సరిచేయడానికి ఉపయోగించే క్లిప్పులు పూర్తి మెటీరియల్ ఖర్చుతో రూ.3,000/-లకు, కట్టుడు పళ్ళు ప్రతిరోజూ తీసిపెట్టుకొనే ప్రయాస లేకుండా ఒకటిగాని, రెండుగాని, ఎన్ని పళ్ళయినా ట్రస్ట్ సహాయంతో స్వల్ప ఖర్చుకే ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించడానికి నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెంలో కూడా తమ శాఖను ప్రారంభించామని డాక్టర్ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ సదవకాశాన్ని దంత రోగులు వినియోగించుకుంటారని ఆశిస్తున్నాం. అంతేకాదు, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన పేదలకు ఉచితంగా కానీ, నామమాత్రపు ఖర్చుతో కానీ వైద్యం చేసేందుకు ఈ ట్రస్ట్ ముందుకు వస్తోంది.

మీ కోసం - మీ దంత సౌభాగ్యం కోసం
మీ సేవలో

కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ - నెల్లూరు
ఫోన్ : 330840

స్టెల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు.
ఫోన్ : 330949



స్పెషాలిటీ దంత వైద్యశాల - కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో దంత రోగుల చికిత్సలకు అయ్యే ఖర్చులో సగం ఖర్చును రోగులు భరిస్తే, మిగిలిన సగం ఖర్చును కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యు

బిటి పత్తికి ఆమోదం!

బయోటెక్నాలజీ ప్రక్రియ ద్వారా, జెనటిక్ మార్పులు చేసిన విత్తనాలతో పత్తి పైరు సాగుకు ఆమోదం తెల్పింది - కేంద్ర ప్రభుత్వం! నాలుగైదు సంవత్సరాలుగా నలుగుతున్న నివాదాస్పద నిర్ణయమిది. పైరును ఆశించే తెగుళ్లు, పురుగులను పంటలోని అన్ని దశలలోనూ సమర్థవంతంగా నిరోధించే ఒక బాక్టీరియా క్రిమిని జనటిక్ ఇంజనీరింగ్‌తో విత్తనాలలోకి ప్రవేశపెట్టడమే - బిటి కాటన్ ప్రత్యేకత. ఈ క్రిమి విత్తనంతోపాటు మొక్కలోనూ ప్రవేశిస్తుంది. పత్తి పైరుకు ప్రధాన శత్రువైన బోల్‌వార్మ్ వంటి పురుగులు మొక్కను సమీపించకుండా రక్షణ కవచం వలె పనిచేస్తుంది. దీని వల్ల తెగుళ్లు మందుల ఖర్చు తగ్గడమే కాదు - పంట దిగుబడి కూడా రెట్టింపు అవుతుంది.

దాదాపు ఆరేళ్లక్రితం అమెరికన్ శాస్త్రవేత్తలు ప్రపథమంగా ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానం కనిపెట్టారు. అప్పటి నుంచి అమెరికాతోపాటు చైనా, ఐరోపా దేశాలలో ఈ రకం విత్తనాల ప్రాచుర్యం పెరిగిపోయింది. అన్ని దేశాలలో కలిపి 10కోట్ల ఎకరాలలో ఇవి సాగులో వున్నాయని అంచనా! అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానం పట్ల పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులలో పలు సందేహాలున్నాయి. సాంప్రదాయ సిద్ధంగా నడవవలసిన వ్యవసాయ సాగులో వాణిజ్యపర శాస్త్ర పరిజ్ఞానాలు మానవాళికి చేటు చేస్తాయన్నది వీరి అభ్యంతరం. నాలుగేళ్లక్రితం బిటి కాటన్ రకాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేపడితే దేశ వ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. దానితో దీనికి ఆమోదం తెల్పడమా, మానడమా అన్న విషయం పరిశీలించడానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. సుదీర్ఘ చర్చలు, వాదోపవాదాల తర్వాత ఈ పత్తి రకానికి ఆమోదం తెల్పింది ఆ కమిటీ!

ఇటీవలి కాలంలో పత్తిరైతులు ఎంతటి విపత్కర పరిస్థితులెదుర్కొంటున్నారో తెలియనిది కాదు. ఒక్క మన రాష్ట్రంలోనే వందలాది మంది పత్తిరైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పంట చేతికందే సమయంలో బోల్‌వార్మ్ వంటి పురుగులు ఆశించి సర్వ నాశనం చేయడం; వాటిని నివారించడానికి వేలాది రూపాయలు వెచ్చించి తెగుళ్ల మందులు చల్లడం; అవి పని చేయక పంట దెబ్బతిని, అప్పుల పాలు కావడం ఈ ఆత్మహత్యలకు కారణం. పత్తి వంటి వాణిజ్య పంటలతో వచ్చే లాభాలకు ఆశపడితే కొంప కొల్లేరౌతున్నది రైతులకు! ఈ పరిస్థితి నివారించడానికి ఉత్తమ మార్గం బయోటెక్నాలజీ విత్తనాలు.

అందువల్లనే ఆంధ్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలలో కొందరు రైతులు చట్ట విరుద్ధమని తెలిసీ బిటి కాటన్ పత్తి రకాల సాగు చేపట్టారు. వాటి ఫలితాలు కేంద్ర కమిటీని సంతృప్తి పరచడంతో ఇప్పుడీ ఆమోదం లభించింది.

జనటిక్ మార్పులు చేసిన వ్యవసాయ పైర్ల సాగువల్ల క్రిమి సంహారక మందుల వాడకం బాగా తగ్గిపోతుంది. తెగుళ్ల మందుల వల్ల అనవసర వ్యయమే కాదు - అనారోగ్యం కూడా! కొన్ని రకాల తెగుళ్ల మందులు పైరు నుంచి వాటి ఫలాలకు, వాటి నుంచి అవి తినే మనుషుల శరీరాలలోకి; వారి నుంచి వారి సంతానానికి కూడా వ్యాపిస్తాయి. క్యాన్సర్ వంటి భయంకర రోగాలకు కారణభూతమౌతాయి . పలు పాశ్చాత్య దేశాలు తమ వ్యవసాయ క్షేత్రాలలో తెగుళ్ల మందుల వాడకాన్ని పూర్తిగా నిషేధించడం తెలిసిందే! తెగుళ్ల

జమీన్‌రైతు

మందులు, రసాయనిక ఎరువులు వాడని ఆర్గానిక్ పంట దిగుబడులకు ప్రత్యేక మార్కెట్‌లు ఏర్పడుతున్నాయి. భారత్ వంటి వర్ధమాన దేశాలలో రైతుల ఆర్థిక పరిస్థితి ఇటువంటి ఆర్గానిక్ పైర్ల ప్రక్రియలకు సహకరించదు. మన దేశానికి జనటిక్ మార్పుల విత్తనాలే ఆర్థికంగా అనుకూలం.

ప్రపంచంలో చాలా రకాల పైర్లకు బిటి రకం విత్తనాలు లభ్యమౌతున్నాయి. మనం ఇప్పుడు మహికో కంపెనీ రూపొందించిన ఒకే ఒక్క పత్తి రకానికి మాత్రమే ఆమోదం పొందాము. త్వరలో ఒక ఆముదం విత్తన రకానికీ ఆమోదం లభిస్తుందని తెలుస్తున్నది. ఈ రంగంలో శాస్త్ర పరిశోధనలను ముమ్మరం చేసి వేరుశనగ, మిరప వంటి పైర్లకు సైతం బిటి రకం విత్తనాలు అందించవలసిన అవసరం వుంది. ఆ కృషి ఎంత త్వరగా జరిగితే రైతాంగానికి అంత మేలు. తెగుళ్ల బెడద లేకుండా, పంట దిగుబడి పెరగడంతోపాటు, వేసిన పైరు నుంచి ఎంతో కొంత రాబడి వస్తుందన్న నిశ్చింత లభించడం కంటే ఉపయోగం ఏమి వుంటుంది చెప్పండి? బిటి రకాల వల్ల వచ్చే పర్యావరణ సమస్యల వివాదం ఇప్పటి వరకు కేవలం ఊహాజ నితం. ఒకవేళ అది నిజమే అయినా అప్పటి పరిస్థితిని బట్టి తెగుళ్ల మందుల వల్ల కల్గే అనర్థాలతో వాటిని బేరీజు వేసుకొని, ఏది మెరుగో నిర్ణయించుకోవచ్చు. అంత వరకు చర్చలతో సమయం వృధా చేయకుండా ఈ రంగంలో పరిశోధనలపై కృషి జరపడం మేలు.

జమీన్‌రైతు

4.4.1952

పేజీలు: 8 వెల: 0-3-0

ధాన్యం దొంగరవాణా

28.3.1952తేది రాత్రి ప్యాసింజర్‌లో తలమంచి స్టేషన్ నుండి 80బస్తాల బియ్యం రవాణా అవుతుందని తెలిసి ఆంటీస్మగ్లింగ్ డిప్టి తాసిల్దారు గుంటూరు సుబ్బరామయ్య గారు తలమంచి స్టేషన్‌కు వెళ్లి మొదటి తరగతి పెట్టెలలో బియ్యం వున్నట్లు అనుమానించి ఆ పెట్టె తలుపు తీయమని అడగడం, రైల్వేగార్డు నిరాకరించి బండిని నడపడం జరిగిందట. అంతట సుబ్బరామయ్య గారు వదలక, కూడా బండిలో యెక్కి బిట్రగుంటలో స్టేషన్ మాస్టరును - గార్డును అడుగగా వారు సహకరించక తిరుగా అచట నుండి బండి పోగనిచ్చారని, తిరుగా అదే బండిలో సుబ్బరామయ్యగారు కావలి వెళ్లి కావలి స్టేషన్ మాస్టరుతో చెప్పి మొదటి తరగతి పెట్టె తలుపు తీయించినాడని, ఒక పెట్టెలో 15 బస్తాలు మాత్రమే వుండేనవని, అవి దింపించి రెండవ పెట్టె తలుపు తీయించేలోగా గార్డు బండి నిలుపక పోనిచ్చాడని, సుబ్బరామయ్య గారు తిరుగా ఆ బండిలోనే వెళ్లి సింగరాయకొండలో కూడా ప్రయత్నించాడని, అక్కడ ఆయన ప్రయత్నం సాగలేదని, టంగుటూరులో అనవసరంగా 25 నిమిషాలు నిలిపారని, అంటె ఈ ధాన్యమంతా అక్కడ దింపేవిగా వుంటాంనని, కానీ యింపరు దించుకోనందున తిరుగా బండి పోనిచ్చారని, స్టేషన్ దాటి కొంచెం సాగగానే బండిలో నుంచి ఎవరో 4 మూటలు క్రిందకు దొర్లించి మనుషులు కూడా దూకినారని, అది తెలిసి సుబ్బరామయ్య గొలుసు లాగి బండిని ఆపినాడనీ, రైలులో వున్న పోలీసు కానిస్టేబుల్ ఒక బస్తా తెచ్చి బండిలో వేయబోతుండగా బండి కదలింది. మళ్లీ గొలుసు లాగగా గార్డు గొడవపడ్డాడు. ఒంగోలుకు బండి వెళ్లక అంతకు ముందు సుబ్బరామయ్య రైల్వే పై అధికారులకు ఇచ్చిన టెలిగ్రాముల ఫలితంగా అన్ని బస్తాలు స్వాధీనం చేసుకోగలిగారు. ఇందులో రైల్వే

50 ఏళ్ల క్రితం ఈ నాడు

అధికారుల పెరీకు, ఆంటీ స్మగ్లింగ్ ఆఫీసర్ వాకచక్యం గుర్తించవలసి యున్నది.

నెల్లూరు జిల్లా కృషీకార్ లోకపార్టీ సమావేశం

నెల్లూరు జిల్లాలో కృషీకార్ లోకపార్టీని పటుతరంగా నిర్మించుటకు 14తేది సాయంత్రం 5గంటలకు నెల్లూరు 'జమీన్‌రైతు' ఆఫీసు భవనంలో పార్టీ సేవకుల, అభిమానుల సమావేశం జరుగును. ఇదే ఆహ్వానంగా భావించి అందరూ పాల్గొనగోరుచున్నాను.

- కటికనేని కల్యాణరావు
సమావేశకర్త

తరువాయి 10వ పేజీలో

జనవాణి

ఇది సంస్కరణల 'శిక్ష'

మన దేశంతో పాటు ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన చైనా శరవేగంతో అభివృద్ధి సాధించి, వివిధ దేశాలకు ఎగుమతులు పెంచుకోగా మనం వెనుకబడే వున్నాం. దీన్నిబట్టే మన ఆర్థిక సంస్కరణలు దారితప్పాయనవచ్చు. గత శతాబ్ది చివరి నాటికి మనదేశంలో దాదాపు 30శాతం మంది పౌరులు దారిద్ర్య రేఖ దిగువనున్నారు. చైనాలో ఐదు శాతం మందే వున్నారు. పోషకాహార లోపం మనదేశంలోని 53శాతం మంది శిశువుల్లో వుండగా, చైనాలో 16శాతం మందే వున్నారు. మనదేశం కన్నా చైనాలోనే ఆయువు పరిమాణం ఎక్కువ. 174 దేశాలకు ఏటా ఐక్యరాజ్య సమితి లెక్కించే మానవ అభివృద్ధి సూచికలో మనది 115వ స్థానం. చైనాది 87వ స్థానం. 1970లో 82వ స్థానంలో వున్న ఇండియా ఇప్పుడు 115వ స్థానానికి దిగజారి పోయింది. ఆర్థిక సంస్కరణలు విఫలమవ్వడం వల్ల ఈ దుస్థితి దాపురించింది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వం నిర్మాణాత్మక పద్ధతులు అవలంభించాలి.

నెల్లూరు డి.వీరాంజనేయులు

ప్రజల బాధలు ప్రభుత్వాలకు పట్టవా?

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు రకరకాల వాగ్దానాలు చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక అవి ప్రజల గూర్చి మర్చిపోయి ఎడాపెడా పన్నులు విధించి, నిత్యావసర వస్తువుల రేట్లు పెంచేస్తున్నాయి. బిజెపి ప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చాక ఇష్టమొచ్చినట్లుగా గ్యాస్ సిలిండర్ల రేట్లు పెంచేసింది. రైల్వే మంత్రి నితీష్‌కుమార్ రైల్వేల్లో సరకు రవాణా ఛార్జీలు, సెకండ్ క్లాస్ ప్రయాణ ఖర్చులు పెంచేసి డబ్బున్న వారికి ఊరట కల్గించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మినీ మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీలు పెంచనని చెప్పి, ఎన్నికలైన మరుసటి రోజే పెంచారు. ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు ధర పెరిగిపోయి ఆదాయాలు పెరగని నేపథ్యంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలెలా బతకాలి?

నెల్లూరు వి.సత్యం

కమీషనర్ అలా అనడం తప్పు!

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ సోమిరెడ్డి సిబ్బందిని వళ్లు వంచి పనిచేయిస్తూ, తాను అవినీతికి దూరంగా వుండి అందరి మన్ననలు పొందారు. కానీ అప్పుడప్పుడు ఆయన మాట్లాడుతున్న మాటలు కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తున్నాయి. ఇంటి పన్నుల పెంపకాన్ని నిరసిస్తూ మునిసిపల్ కౌన్సిల్ సమావేశాన్ని జరగకుండా ఘెరావ్ చేసిన సభ్యులతో ఆయన మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా వుంది. ఇది ప్రజాస్వామ్య రాజ్యం. ఇక్కడ అందరూ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతం తీసుకొని జీవితం గడుపుకొనే కమీషనర్ ప్రజా నిరసనను పట్టించుకోనని మాట్లాడడం పొగరుబోతుతనం. హద్దుదాటి మాట్లాడడాన్ని కమీషనర్ తగ్గించుకొంటె మంచిది.

నెల్లూరు వి.అరుణకుమారి

పనికిమాలిన ప్రభుత్వ విధానాలు

కేంద్ర ప్రభుత్వం పెట్రో రంగంలో ప్రస్తుతం అమలులో వున్న నియంత్రణ ధరల వ్యవస్థను రద్దుచేసి, మార్కెట్ శక్తులు నిర్దేశించే ధరల వ్యవస్థకు తలూపింది. దీనివల్ల అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా పెట్రోలియం ఉత్పత్తిధరలు మారుతాయి.ఈ విధానం మార్కెట్‌లో పలు అనర్థాలకు దారి తీస్తుంది. పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడు రవాణా ఛార్జీలు భారీగా పెంచి, ఆ తర్వాత అంతర్జాతీయంగా ధరలు తగ్గినప్పుడు వాటిని తగ్గించకుండా లాభాలు దండుకొనే అలవాటు మన దేశంలోని రవాణా సంస్థలకు కొత్త కాదు. ఇప్పటికే రవాణా ఛార్జీలు

తరువాయి 10వ పేజీలో

నెల్లూరుకు 'క్లూ' టీమ్

నెల్లూరు సంగతులు

రాష్ట్రంలో వివిధ రకాల నేరాలలో కూపీలు లాగేందుకు తొలిసారిగా పోలీస్ క్లూస్ టీమును నెల్లూరులో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా నేరం జరిగినప్పుడు ఆ సంఘటనకు సంబంధించి దొరికిన ఆధారాలను భద్రపరచి హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయానికి పంపుతారు. వచ్చేవారంలో ప్రారంభమయ్యే ఈ క్లూస్ టీమ్ జిల్లా పోలీసు కార్యాలయంలో వుండి, ఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో పని చేస్తుంది. జిల్లాలో ఎక్కడైనా నేరం జరిగినప్పుడు సమాచారం అందిన వెంటనే క్లూస్ టీమ్ సంఘటనా స్థలంలో ప్రత్యక్ష మవుతుంది. నేరం జరిగిన తీరును బట్టి నేరస్తులకు సంబంధించిన వేలి ముద్రలు, చమట, రక్తం, ఉమ్ము, వీర్యకణాలు, ఇతర ఆయుధాలను క్లూస్ టీమ్ సేకరిస్తుంది. అత్యాధునిక డిజిటల్, పోలారైట్లు, మినీ కెమరాల సహాయంతో ప్రతి చిన్న ఆధారాన్ని ఫోటోలు తీస్తారు. ఈ పరికరాలన్నింటిని ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకొన్నారు. సేకరించిన ఆధారాలను క్లూస్ టీమ్ సమగ్ర విశ్లేషణకు హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతారు.

తొరవ 11వ పేజీలో



విద్యుత్, ఇంటి పన్నుల పెంపుకు నిరసనగా కలెక్టరేట్‌లోని గోల్డెన్ జూబ్లీ హాల్ వద్ద ధర్నా చేస్తున్న ఐక్యవేదిక నాయకులు వివేకానందరెడ్డి, సి.వి.శేషారెడ్డి, జక్కావెంకయ్య, సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అరుణమ్మ, సందాసీబాషా తదితరులున్నారు

కోట్ల ఆస్తుల దురాక్రమణ

కదలని రైల్వే అధికార గణం

నెల్లూరు పట్టణంలో కోట్లాది రూపాయలు విలువ చేసే రైల్వే ఆస్తు లను కొంత మంది దురాక్రమించుకొని అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. రైల్వే ఆస్తుల దురాక్రమణను అడ్డుకోవాల్సిన రైల్వే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రైల్వే ట్రాక్ పట్టణ నడిబొడ్డు నుంచి పోవడం వల్ల ట్రాక్ చుట్టుపక్కల స్థలాలకు విపరీతమైన డిమాండ్ వుంది. రైల్వే ట్రాక్ ఇరు పక్కల వెయ్యి గజాల స్థలం రైల్వే శాఖదే. అప్పటికీ నెల్లూరు స్థలాలను సైతం అమ్మకానికి పెడితే రైల్వే శాఖకు కోట్లాది రూపాయలు వస్తాయి. రైల్వే శాఖ రిజర్వు చేసిన స్థలాల్లో సైతం భవనాలు కట్టివేయడం వల్ల కోవూరు వద్ద కోరమండల్ ఎక్స్ ప్రెస్‌ను పోలిన రైలు ప్రమాదాలు జరిగి నప్పుడు పెద్ద ఉపద్రవాలు కలిగే అవ సరం వున్నందు వల్ల దురాక్రమణల విషయం రైల్వే శాఖ పట్టించుకోవాలి.

రైల్వే స్టేషన్ నుంచి మూడు హాళ్ల సినిమా కాంప్లెక్స్ వరకు, కొండాయపాళెం, భక్తవత్సలనగర్ ప్రాంతాల్లో ట్రాక్ ప్రక్కన రైల్వే శాఖ కొంత దూరం ప్రహరీ గోడ కూడా కట్టింది. కాని దురాక్రమణదారులు ఈ ప్రహరీగోడను పగులగొట్టి రైల్వే శాఖ స్థలాన్ని దురాక్రమించడం విశేషం. బృందావనంలోని ఎస్.ఎస్.ఆస్పత్రి ఎదురుగా వున్న రైల్వే ప్రహరీగోడను పగులకొట్టి ఓ వ్యక్తి దర్జాగా ఆక్రమించి ఈ మధ్యే బిల్డింగ్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఈ స్థలం విలువ 15లక్షలకు పైబడే వుంటుంది. రామలింగాపురం సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో లక్షలాది రూపాయలు విలువ చేసే రైల్వే స్థలాలను ఓ వ్యక్తి దురాక్రమించి మరోవ్యక్తికి అమ్మేసాడు. బృందావనం, రంగనాయకుల పేట, భక్తవత్సలనగర్, ఉమ్మారెడ్డిగుంట, కొండాయపాళెం, వేదాయపాళెం, బృందా వనం ప్రాంతాల్లో పలువురు రైల్వే ఆస్తులను ఆక్రమించి పెద్ద పెద్ద భవనాలను సైతం కట్టుకొని వున్నారు. ఆక్రమించి వున్న

వెంకటేశ్వరపురంలో నరకయాతన!

నెల్లూరు వెంకటేశ్వరపురం ప్రాంతంలో వేళాపాళ లేకుండా విద్యుత్

తొరవ 11వ పేజీలో

వీడని లంచాల వారసత్వం

విద్యాశాఖలో అవినీతి ఊడలు

నెల్లూరుకు ఎవరు డిఇఓగా వచ్చినా అవినీతి మార్గాన నడవడం అలవాటుగా మారిపోయింది. గతంలో ఇక్కడ డిఇఓలుగా పనిచేసి అవినీతి సామ్రాట్లుగా పేరుగాంచిన జయచంద్ర కుమార్, రామలింగం బాటలోనే కొత్త డిఇఓ నరసింహారెడ్డి సైతం నడవడం విశేషం. డిప్యూటీ డిఇఓగా పనిచేస్తూ ప్రమోషన్‌పై నెల్లూరులో నియమింపబడ్డ నరసింహారెడ్డి పేర్చుకొన్న ఫైళ్లకు రేటు నిర్ణయించి ముడుపులు సమర్పించుకున్న వారి ఫైళ్లను చకా చకా పరిష్కరించేస్తున్నారు. డిఇఓ ఆఫీసులో ఎఓ, ఒక సూపరింటెండెంట్, ఒకరిద్దరు సిబ్బంది మినహా మిగతా వారు మహాబద్ధకస్తులు. వేళకు ఆఫీసుకే రారు. కొత్త డిఇఓ ఇచ్చిన చనువుతో కొంత మంది సిబ్బంది ఆఫీసుకు రాకుండా ఇళ్ల వద్దే రేటు చెల్లించిన పెండింగ్ ఫైళ్లను పరిష్కరించి డిఇఓ సంతకాలు పెట్టించి ఇచ్చేస్తున్నారు. డిఇఓ ఇంటి బాడుగ, ఆయన ఇంట్లో జరిగే ఫంక్షన్లు, కుటుంబ సభ్యులు ఎక్కడకు వెళ్లాలన్నా కార్లు సమస్త ఖర్చులు గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూళ్ల యజమానులు భరిస్తున్నారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో టౌన్‌లో జంబ్లింగ్ సిస్టంతో పది సెంటర్లు ఏర్పాటు చేశారు. వాస్తవంగా ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులను కలిపి ఈ పది సెంటర్లలో సర్దాలి. అయితే డిఇఓ కొంత మంది ప్రైవేటు పాఠశాలల యజమానులతో కుమ్మక్కై వీరిని ప్రత్యేకంగా మూడు సెంటర్లలో సర్ది పెద్ద మొత్తం స్వీకరించారన్న పుకార్లు ఉన్నాయి. అల్లూరు కాలేజిలో చిట్టాలు వ్రాస్తున్న ఓ విద్యార్థిని ప్రత్యేక

విద్యాశాఖలో అవినీతి ఊడలు

స్క్వాడ్‌గా వెళ్లిన జిల్లా పరిషత్ విద్యాధికారి సూర్యకుమారి స్వయంగా పట్టుకొన్నా, డిఇఓ ఆ కళాశాలకు ఫోన్ చేసి ఆ విద్యార్థి చేత మళ్లీ పరీక్ష వ్రాయించిన విషయం జిల్లా అంతటా చర్చనీయాంశంగా మారింది. ప్రైవేట్ పాఠశాలలకు 20వేల రూపాయలు తీసుకొని గుర్తింపు నిచ్చేస్తున్నారు. ఈ విధంగా నెల్లూరు ఆదిత్యనగర్‌లో ఇంకా పెట్టని స్కూలుకు సైతం డిఇఓ గుర్తింపు నిచ్చినట్లు తెలిసింది. గత డిఇఓల మాదిరి కొంత మంది ప్రైవేట్ స్కూళ్ల యజమానులు డిఇఓను తమ గుప్పెట బిగించేశారు. డిఇఓ ఆఫీసును దారిలో పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ప్రయత్నించాల్సి వుంది.

టాడా కేసుల నుంచి విముక్తి

ఐదేళ్ల క్రిందట జిల్లాలోని ముగ్గురు వ్యక్తులపై పోలీసులు టాడా చట్టం క్రింద ఎట్టపి కేసు నుంచి ఇద్దరు వ్యక్తులకు విముక్తి లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా పోలీసు కార్యాలయానికి సమాచారం అందినట్లు విశ్వసనీయంగా తెలిసింది. 1996 సంవత్సరంలో పీపుల్స్ వార్ నక్సలైట్లలో సంబంధాలు కలిగి వున్నారన్న ఆరోపణలతో గుంటూరు జిల్లాకు చెందిన బి.కమాలొద్దీన్, చీరాలకు చెందిన అనిల్‌కుమార్‌లు నెల్లూరులో తలదాచుకొనేందుకు అప్పుడు ఈనాడు దినపత్రికలో విడవలూరు విలేఖరిగా పనిచేస్తున్న

తొరవ 11వ పేజీలో

మా "మురళీకృష్ణ"కు ముప్పైరెండు వసంతాలు(తే2-4-2002) పూర్తిచేసుకున్న శుభసందర్భంగా నెల్లూరు, జిల్లా ప్రజలకు, మా శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాభివందనములతో....

మురళీకృష్ణ 70

గ్రూప్ ఆఫ్ హోటల్స్

మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు. ఫోన్ : 327522

- మురళీకృష్ణ వెజిటేరియన్ రెస్టారెంట్
- మురళీకృష్ణ 70A/c రెస్టారెంట్
- మురళీకృష్ణ నేతి మిఠాయిలు
- పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్
- హోటల్ మురళీకృష్ణ 70 త్రిస్టార్ A/c (బార్ & రెస్టారెంట్)

అభినందనలతో "మురళీకృష్ణ" గోపాలయ్య

ఆహారమే ఆరోగ్యం - ఆరోగ్యమే ఆనందం - ఆనందమే మహాభాగ్యం

UK ADS Ph:329873

నెల్లూరు గర్వించదగిన నేతకు

నివాళి సమర్పిద్దాం, రండి!



మాజీ కేంద్ర మంత్రి, పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల మాజీ గవర్నర్, భారతదేశంలో సోషలిస్టు ఉద్యమాన్ని సుసంపన్నం చేసిన మేధావి, దేశ ఆర్థిక విధానాలను రెండు దశాబ్దాలకు పైగా ప్రభావితం చేసిన ప్రజ్ఞా ధురీణుడు, నెల్లూరు జిల్లా గర్వించదగిన నెల్లూరు ముద్దుబిడ్డ

శ్రీ కె.వి. రఘునాథరెడ్డి

సంస్మరణ సభ

2002 ఏప్రిల్ 11 తేది గురువారం సాయంత్రం 5.30 గంటలకు, నెల్లూరు టౌన్‌హాల్‌లో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,
పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛేర్మన్

శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి

అధ్యక్షత వహిస్తారు.

ఉపన్యాసకులు

- **శ్రీ యం. వెంకయ్యనాయుడు**, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి
- **శ్రీ ఆనం సంజీవ రెడ్డి**, మాజీ మంత్రి
- **శ్రీ బి.వి. రాఘవులు**, రాష్ట్ర కార్యదర్శి, సి.పి.ఐ. (యం)
- **శ్రీ కలికి యానాదిరెడ్డి**, మాజీ మంత్రి
- **శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**, మాజీ మంత్రి, ఎమ్మెల్యే, అల్లూరు
- **శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి**, ఎమ్మెల్యే, వెంకటగిరి
- **శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి**, మాజీ ఎమ్పీ
- **శ్రీ యం. రాజమోహన్‌రెడ్డి**, మాజీ ఎమ్పీ
- **శ్రీమతి పనబాక లక్ష్మి**, మాజీ ఎమ్పీ
- **డా. జెట్టి శేషారెడ్డి**
- **శ్రీ పి. రంగయ్య**, కార్యదర్శి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ
- **శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి**, రాష్ట్ర సమాచార శాఖామంత్రి
- **శ్రీ కె. మాధవరావు**, I.A.S., కమీషనర్, రాష్ట్ర ఎలక్షన్ కమీషన్
- **డా. కె. నారాయణ**, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సి.పి.ఐ.
- **శ్రీ ఆనం రామనారాయణరెడ్డి**, మాజీ మంత్రి, ఎమ్మెల్యే, రాపూరు
- **శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి**, పార్లమెంటు సభ్యులు
- **శ్రీ ఆనం వివేకానందరెడ్డి**, ఎమ్మెల్యే, నెల్లూరు
- **శ్రీ బొల్లినేని కృష్ణయ్య**, ఎమ్మెల్యే, ఆత్మకూరు
- **శ్రీ సి.వి. శేషారెడ్డి**, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు
- **శ్రీ జక్కా వెంకయ్య**, కేంద్రకమిటీ సభ్యుడు, సి.పి.ఐ. (యం)
- **శ్రీ వి. అనంతరామయ్య**, ఉపాధ్యక్షుడు, రాష్ట్ర శాంతి సంఘం
- **డా. జెట్టి దశరథరామిరెడ్డి**

ఆ మహామనీషిని స్మరించుకోవడానికి తరలిరమ్మని జిల్లా ప్రజలను పిలుస్తున్నాము!

ఎల్.వి. కృష్ణారెడ్డి, కన్వీనర్

Space Donated by Bollineni Super Speciality Hospital, Nellore

నెల్లూరు నుడ్సుల్లో

జిల్లా వార్తలు

నేనూ రొయ్యల రైతునే - సమాచారమంత్రి

తానూ రొయ్యల రైతునేనని, తన ఆత్మీయులు, బంధువులంతా రొయ్యల సాగు చేస్తున్నందున తనకు రొయ్యల రైతుల బాధలన్నీ బాగా తెలుసునని సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్నుల పెంపకాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ప్రాంగణంలోని గోల్డెన్ జూబ్లీ హాల్ వద్ద ఐక్య పోరాట వేదిక నేతృత్వంలో రెండు గంటల పాటు ధర్నా జరిగింది. సమీక్షా సమావేశాల్లో పాల్గొనను అక్కడకు వచ్చిన మంత్రిని ఐక్య పోరాట వేదిక నేతలు ఘెరావ్ చేశారు. పోలీసుల సహాయంతో సమావేశానికి వెళ్లిన మంత్రి అక్కడకు అన్ని పార్టీల నాయకులను పిలిపించి వారి డిమాండ్లు అడిగి తెలుసుకొన్నారు. ఆ తర్వాత ధర్నా చేస్తున్న వారిని వుద్దేశించి మాట్లాడారు. రొయ్యల రైతుల సమస్యలు నాకు బాగా తెలుసు. వారి పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుంటాను. రొయ్యల ధరలు పడిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో 1.75పైసలున్న కరెంట్ యూనిట్ రేటును 90పైసలకు తగ్గించేందుకు తన వంతుగా బాగా కృషి చేశానన్నారు. ధర్నాలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జక్కా వెంకయ్య, బిజెపి నేత సురేష్‌రెడ్డి, సిపిఐ నేత రామచంద్రయ్య, వైస్‌ఛైర్మన్ సందానిబాష, పలువురు కౌన్సిలర్లు, పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

నవలాకులతోటగ్రామపంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరు మండలం, నవలాకులతోట గ్రామ పంచాయితీకి 2002-03 సం.మునకు గొట్టపు బావులకు కావలసిన విడిభాగములు మరియు P.W.S. స్కీము విడిభాగములు దఫాలు వారిగా సరఫరా చేయుటకు 15.4.2002 తేది మధ్యాహ్నం 2 గంటలలోగా సీల్డు టెండర్లు కోరడమైనది. టెండర్లు వేయువారు టెండరు ధరావత్తు రూ.50లు ఒక్కొక్కదానికి చెల్లించి రశీదును టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములకు ఆఫీసు పని చేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

ఎ.వి. శేషశాయి
పంచాయితీ కార్యదర్శి
నవలాకులతోట గ్రామపంచాయితీ

ఉచిత కంటివైద్య శిబిరం

నెల్లూరు బృందావనంలోని లలిత ఐ హాస్పిటల్ నేతృత్వంలో కళ్లలో నీటికాసులు, నీటి శుక్లాలున్న వారికి 7తేది ఉచితంగా పరీక్షలు జరిపి, మందులు కూడా ఇస్తామంటున్నారు శిబిర నిర్వాహకుడు డాక్టర్ టి.శివప్రతాప్‌రెడ్డి. ఈ ప్రత్యేక కంటి పరీక్షలను ప్రఖ్యాత కంటి వైద్య నిపుణుడు డాక్టర్ ఎ.జయచంద్రారెడ్డి చేస్తారు. అరుదైన ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి.

నెలూరు చెరువులో బోటు షికారు

ఎపి టూరిజం శాఖ నెల్లూరు చెరువులో ఏర్పాటు చేసిన బోటు షికారును 3తేది సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతానికి స్పీడుబోటు, డీలక్స్ బోటు ఏర్పాటు చేశారు. త్వరలో వాటర్ స్కూటర్లు, 50సీట్ల బోట్లు, పెడల్ బోట్లు కూడా పెడతారట. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6.30 వరకు ఔత్సాహికులు వెళ్లి బోటు షికారు చేయవచ్చు. స్పీడ్‌బోట్‌లో నలుగురికి 120 రూపాయలు, డీలక్స్ బోటులో పెద్దలకు 20రూపాయలు, పిల్లలకు 15 రూపాయలు ప్రవేశ రుసుంగా వసూలు చేస్తారు. టూరిజం శాఖ నెలూరు నుంచి షిర్డీ, శ్రీశైలం, బెంగుళూరు - ఊటీ, మహానంది - మంత్రాలయం, కంచి, తిరుమలలకు కూడా ప్రత్యేక ప్యాకేజీలతో హైటెక్ బస్సులు వారంలో రెండు రోజుల పాటు నడుపుతుంది. వివరాలకు కస్తూరిబా కళాక్షేత్రం ఎదుట ఏర్పాటు చేసిన టూరిజం శాఖ ఆఫీసులోగానీ, 306089 నెంబరుకు ఫోను చేసి సంప్రదించవచ్చు.

పన్ను నోటీసుల పంపకం ఆపుతారట

నెల్లూరులో పెంచిన ఇళ్ల పన్నుల నోటీసులను ప్రజలకు పంపిణీ చేయకుండా నిలిపివేయాలని నిర్ణయించామని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. పెంచిన ఇళ్ల పన్నులపై జిల్లా కలెక్టర్, కమీషనర్, పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించే వరకు ఇళ్లపన్నుల నోటీసులు తాత్కాలికంగా నిలిపివేయాలని జాయింట్ కలెక్టర్ పంపేర్ సింగ్ రావత్‌కు చెప్పానని మంత్రి జమీన్‌రైతుకు చెప్పారు.

రమేష్‌రెడ్డి బాధ

నెల్లూరు మునిసిపాలిటీలో తెలుగుదేశం పార్టీపై అభాండాలు వేస్తుంటే సహచర తెలుగుదేశం నాయకులు ఎందుకు మౌనంగా వున్నారో చెప్పాలని మాజీ మంత్రి రమేష్‌రెడ్డి నిలదీశారు. పట్టణ తెలుగుదేశం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఛైర్మన్ అనురాధ నుంచి మంత్రి, ముఖ్యమంత్రి వరకు అందరిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నా పట్టించుకొనే వారు లేరని, ఇలా వుండడం భావ్యం కాదని బాధపడ్డారు. ఆనం కుటుంబీకులను చూస్తే భయం ఎందుకని రుసరుసలాడారు.

దీనికి ప్రతిగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు పమ్మి పెద్ద గొంతుకతో మాట్లాడుతూ మునిసిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికలలో మీ రాజకీయం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని దెప్పి పొడిచారు. పట్టణంలో కార్యకర్తలను గుర్చి పట్టించుకొనే నాయకుడు లేడని ఆయన విమర్శించేసరికి వేదిక మీదున్న ఏ ఒక్క నేత, సమాధానం చెప్పలేక పోయారు. సమావేశానికి తెలుగుదేశం పట్టణాధ్యక్షుడు శ్రీధరకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

ముగిసిన రంగడి బ్రహ్మోత్సవాలు

రంగడి బ్రహ్మోత్సవాలు తెప్పోత్సవంతో బుధవారం రాత్రి ముగిసాయి. పవిత్ర పెన్నానదిలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన స్వామి సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, రంగు రంగుల మతాబులు చిత్ర, విచిత్ర విన్యాసాలు మిరుమిట్లు గొలిపే వెలుగులు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య నీళ్లపై తేలియాడే పూల తేరుపై ఊరేగిన దృశ్యం చూసి వారు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు.

నెల్లూరు బజారు

జీలకర మసూరి	
పాతల పుట్టి	రూ. 9,500/-
కొత్తల పుట్టి	రూ. 7,000/-
బుడ్డలు పుట్టి	రూ. 4,800/-
5656 పుట్టి	రూ. 4,400/-
టి.145 పుట్టి	రూ. 4,200/-
1001 పుట్టి	రూ. 4,100/-
బంగారం సవర (8గ్రా)	రూ. 3,888/-
వెండి 10గ్రా	రూ. 88/-

రైతుల మీద

2వ పేజీ తొరవ

చేస్తున్నారు.

***

అసెంబ్లీ సమావేశాలలో ప్రతిపక్షం దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని, సాఫీగా ముగించిన ముఖ్యమంత్రి ఇప్పుడు తన దృష్టిని పరిపాలనపైకి మళ్లించారు. నిధుల కొరత వల్ల అన్ని మంత్రిత్వ శాఖలలో ఏర్పడిన స్తబ్దతను తొలగించి, తనది పని చేసే ప్రభుత్వం అన్న ప్రచారం దెబ్బ తినకుండా చూడడానికి నానాహైరానా పడుతున్నారాయన. గతంలో హైటెక్ సిటీ, కంప్యూటరీకరణ వంటి నినాదాలతో జనాన్ని మాయలో పెట్టేవారు. ఇప్పుడాపప్పులు ఉడికేట్లు లేవు. జన్మభూమి సైతం ప్రచారాకర్షణ కోల్పోయింది. పనికి ఆహార పథకం పనులు విస్తృతంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి పెద్దగా గుర్తింపు రావడం లేదు. పార్టీ కార్యకర్తలు, నేతలు పది కాసులు సంపాదించుకోవడానికి మాత్రమే పనికి వస్తున్నది.

ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతూ, ప్రజలలో తన ఇమేజ్ తగ్గిపోకుండా నిలబెట్టగల్గే కొత్త కార్యక్రమం ఏదైనా రూపొందించాలని మథన పడుతున్నారు ముఖ్యమంత్రి.



శుభాభినందనలు

RR CHANNEL

ఆంధ్రప్రదేశ్ కేబుల్ టి.వి. రంగంలో అత్యాధునిక ఆధునిక పరిజ్ఞానంతో సంచలనాలు సృష్టిస్తూ, సింహపురి పట్టణానికి గర్వకారణమైన ఆర్. ఆర్. ఛానల్ వారి మరొక సంచలనాత్మకకార్యక్రమం.
కేవలం శాటిలైట్ ఛానల్స్‌కే పరిమితమైన ప్రత్యక్షప్రసారాన్ని నేడు ఆర్ ఆర్ ఛానల్ లో ప్రఖ్యాతిగాంచిన బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ మరియు శ్రీ తల్పగిరి రంగనాథుని బ్రహ్మోత్సవం, కల్యాణం, రథోత్సవం కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా నెల్లూరు పట్టణ ప్రజానీకానికి ప్రత్యక్షప్రసారాన్ని అందించిన మా మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. రాఘవరెడ్డి గారికి, వారి సిబ్బందికి మా శుభాభినందనలు.

ఆర్. ఆర్. ఛానల్ కేబుల్ టి.వి. ఆపరేటర్లు

ఫ్రెండ్స్ కేబుల్ నెట్‌వర్క్ పెద్దబజారు, ఫోన్ : 619762	S.R.R. కేబుల్ నెట్‌వర్క్ చిన్నబజారు, ఫోన్ : 331279
గణేశ్ కేబుల్ నెట్‌వర్క్ ఆచారివీధి, ఫోన్ : 619911	సెవెన్ హిల్స్ కేబుల్ నెట్‌వర్క్ కామాటి వీధి, ఫోన్ : 304066
వి.ఆర్. కేబుల్ నెట్‌వర్క్ మిలిటరీకాలని, ఫోన్ : 334434	R.K.S. కేబుల్ నెట్‌వర్క్ దర్గామిట్ట, ఫోన్ : 307135
స్నేహ కేబుల్ నెట్‌వర్క్ బాలాజీనగర్, ఫోన్ : 333313	మ్యూవరల్డ్ కేబుల్ నెట్‌వర్క్ కోటమిట్ట, ఫోన్ : 344347
లక్ష్మీప్రసన్న కేబుల్ నెట్‌వర్క్ చంద్రమౌళినగర్, ఫోన్ : 316121	విజయలక్ష్మి కేబుల్ నెట్‌వర్క్ గౌతమినగర్, ఫోన్ : 330634
శ్రీసాయి కేబుల్ నెట్‌వర్క్ రామలింగాపురం, ఫోన్ : 335710	కిరణ్ కేబుల్ నెట్‌వర్క్ ప్రగతి నగర్, ఫోన్ : 314414

జంబో జెరాక్స్

ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రథమంగా రిడక్షన్ మరియు ఎన్‌లార్జ్‌మెంట్ మీ ప్లానులు డిజైన్లు ఎంత పెద్దవైనా ఒకే sheetలో చేసి ఇవ్వడం మా ప్రత్యేకత.
● కలర్ జెరాక్స్ ● లామినేషన్
● స్పైరల్ బైండింగ్

శ్రీ రాఘవేంద్ర కలర్ జెరాక్స్

16/504, జొన్నలగడ్డవారి వీధి, రాధా థియేటర్ ఎదురుగా, నెల్లూరు -1
Ph : 328359

పెండ్లి సందళ్ల సందర్భముగా

మెగా షోరూమ్ నెల్లూరు **చందన బ్రదర్స్** వారి లక్షల విలువగల పెండ్లి కానుకలు

అందరిలా రేట్లు పెంచి గిఫ్ట్‌లు ఇవ్వడం లేదు. నిజమైన తగ్గింపు ధరలకే ఈ బహుమతులు ఇస్తున్నాము. స్వయంగా విచ్చేసి ధరల తేడా గమనించండి! మార్కెట్‌రేట్ల కన్నా తగ్గింపు ధరలకే ఛాలెంజ్ అమ్మకాలు

ప్రతిరోజూ సరికొత్త స్టాకుతో అత్యాధునిక ఫ్యాన్సీ పట్టుచీరలతో మీ ముందుకు వస్తున్న నెల్లూరు చందన బ్రదర్స్ వారి పెళ్లి పట్టుచీరలు

ప్రతి రూ.2000/- కొనుగోలుపై ఒక బిగ్ షాపర్ బ్యాగ్
ప్రతి రూ.4000/- కొనుగోలుపై బంగారుపూత లేదా గిఫ్ట్‌ప్యాక్
ప్రతి రూ.6000/- కొనుగోలుపై ఒక వాటర్ ఫిల్టర్
ప్రతి రూ.10000/- కొనుగోలుపై ఒక టైటాన్ గోల్డ్‌వాచ్ (సోనాటా)
ప్రతి రూ.15000/- కొనుగోలుపై ఒక మిక్సర్ గ్రైండర్
ప్రతి రూ.20000/- కొనుగోలుపై ఒక 6 x 4 కాట్
ప్రతి రూ.25000/- కొనుగోలుపై ఒక గోల్డ్ రింగ్
ప్రతి రూ.30000/- కొనుగోలుపై ఒక గోద్రేజ్ డాంటి బీరువా
ప్రతి రూ.40000/- కొనుగోలుపై ఒక వాషింగ్ మిషన్ & డ్రైయర్
ప్రతి రూ.50000/- కొనుగోలుపై ఒక బంగారు నక్లెస్
ప్రతి రూ.60000/- కొనుగోలుపై ఒక కలర్ టి.వి.
డిస్కౌంట్ కార్డుల వారికి బహుమతులు వర్తించవు.

చందన బ్రదర్స్
రెడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
ట్రంక్ రోడ్, ఫోన్ 323420
నెల్లూరు
ALL BANK CARDS ACCEPTED

ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

ప్రాణం గిలగిల లాడడం సహజమే మరి!

మొదటి నెలలోనే తనేమిటో, తన వ్యవహారశైలి ఏమిటో అందరికీ అర్థమయ్యేట్లు చేశారు శ్రీనివాసరెడ్డి గారు. వరుసబెట్టి మూడు ఎన్‌కౌంటర్లు - ఒక రౌడీ, ఒక దొంగ, ఒక మద పిచ్చి పిట్టలవలె రాలిపోయారు. దానితో అందరి గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. మార్కెట్ నాగేశ్వరరావు అరెస్ట్ రాజకీయ దాదాగిరికి మంగళం పాడింది. గ్రీన్‌గ్లోరి దగాలో పాత ఎస్పీతో సహా పోలీసు అధికారుల ప్రమేయాన్ని వెలికి తీయడంలో పోలీసు శాఖ మొత్తం గజగజ వణికింది.

అప్పటి నుంచి జిల్లాలోని సాధారణ ప్రజానీకానికి ఆరాధ్యనీయుడై పోయారాయన. ఎస్పీ ఆఫీసులో తిరునాళ్ల జనం. పోలీసు కానిస్టేబులంటేనే భయపడే సగటు గ్రామీణుడికి కూడా ఎస్పీని నేరుగా కలిసి, గోడు విన్పించుకొనే చనువు కల్పించారు. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలలో అంతటి నమ్మకం, విశ్వాసం కల్గించగల్గడం శ్రీనివాసరెడ్డి సాధించిన అపురూపమైన విజయం.

ఎక్కడ నీతి వుంటే అక్కడ ప్రతి ఘటన వుంటుంది; ఎక్కడ నిజాయితీ వుంటే అక్కడ నిరసన ఎదురౌతుంది; ఎక్కడ నిజం వసిస్తే అక్కడ నిప్పు సెగ రగులుతుంది. ఈ మూడూ ఒకే చోట కలిస్తె ఇక చెప్పాలా? అధికార పార్టీలో ఏ ఒక్కరికీ ఎస్పీ పొడ గిట్టలేదు. అట్లని పైకి చెప్పే ధైర్యమూ లేదు. సగం మంది ఎమ్మెల్యేలు ఆ గడప త్రొక్కడమే మానివేశారు. తన చర్యలు, ఉత్తర్వులు, నిర్ణయాలతో ప్రజలకు ఎంత దగ్గరయ్యాడో - రాజకీయవాదులకు అంతే దూరంగా జరిగి పోయారు శ్రీనివాసరెడ్డి గారు. ఆయన క్రియాశీలత్వం తమకు కంటగింపు కల్గిస్తున్నప్పటికీ, వ్యతిరేకంగా మాట్లాడితే జనం తిరుక్కొంటారన్న భయంతో మొదటి ఆరు నెలలు ఎవరూ ఏమీ పలకలేదు. జిల్లా పరిషత్ ఎన్నికలతో అవకాశం దొరికింది. శ్రీనివాసరెడ్డి నెల్లూరులో వుంటే తమ గెలుపు కష్టమని ఎమ్మెల్యేలంతా కట్ట కట్టుకొని ముఖ్య మంత్రి వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారు. కాని అప్పట్లో చంద్రబాబు పరిస్థితి వేరు. గెలుపు, ఓటములు తానే శాసించ గలనన్న ధీమా వుండేది. అందువల్ల ఎమ్మెల్యేల ప్రయత్నం వృధా అయి పోయింది.

మంత్రి వర్గంలో మార్పుల వల్ల తటస్థించిన రాజకీయ విపరిణామాలు రెండవ ఛాన్స్ కల్పించాయి. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మంత్రిత్వం ఇవ్వడం పట్ల విరసనగా అసమ్మతి జట్టు కట్టిన ఎమ్మెల్యేల పంచకం ఎస్పీపై దండ యాత్ర ప్రారంభించింది. తాను బంగళాకు వెళ్తె సెక్యూరిటీ సిబ్బంది వల్లంతా తడిమి చెక్ చేశారని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఉక్రోషం; తన కారును లోపలకు రానివ్వకుండా, రోడ్లో ఆపి సడిచి రమ్మన్నారని కావలి వేణుగోపాలరెడ్డి కంటగింపు; హోం మంత్రి ఇంట్లోకి నా కారు నేరుగా పోర్టికోవరకు వెళ్తుంది - ఎస్పీ అనగా ఎంత - అని రంకెలు వెట్టారాయన; మర్రిపాడు మండల ఎన్నిక సమయంలో తాను నిరాహార దీక్ష నాటకం సంకల్పిస్తే ఎస్పీ సహాయ నిరాకరణ చేశాడని కంభం విజయ రామిరెడ్డి కక్ష; బోగోలు తెలుగు యువనేత మధుబాబుపై మర్డరు నేరంతో కేసు పెట్టమని తాను హుకుం జారీ చేస్తే విన్పించుకోలేదని ఆదాల ప్రభాకర రెడ్డి ఆవేదన.

ఐదుగురు ఎమ్మెల్యేలు కలిసి సీఎంకు అల్టిమేటం ఇచ్చారు - ఎస్పీ బదలీ జరగకుంటే తాము రాజీనామాలు చేస్తామని; అసమ్మతి పంచకమంటే నిప్పులో పడిన ఉప్పు వలె చిటపటలాడే మంత్రి చంద్రమోహన్‌రెడ్డి వర్గం కూడా ఎస్పీ బదలీ కోరికలో మాత్రం పాలు, నీళ్ల వలె కలిసిపోయింది. మొన్న జరిగిన కొమ్మి లక్ష్మయ్య నాయుడి అరెస్ట్‌తో మంత్రి గట్టిగా బదలీ వాంఛించాడు. అసమ్మతి ఎమ్మెల్యే పంచకాన్ని అనునయించినట్లూ వుంటుంది; ఎన్నికలలో పార్టీ అపసరాలకు సహకరించని అధికారులకు హెచ్చరికగానూ పని చేస్తుందనుకున్నారేమో, సీఎం బదలీ నిర్ణయం తీసుకున్నారు.

శ్రీనివాసరెడ్డి గారు నెల్లూరు వచ్చేటప్పటికి నక్సలైట్ హిట్‌లిస్ట్‌కు ఎక్కారు. కరుకైన, సాహసికుడైన అధికారులతోనే కదా నక్సలైట్లకు పిచ్! నెల్లూరు నుంచి వెళ్లేటప్పుడు రాజకీయ హిట్ లిస్ట్‌లో స్థానం దొరికింది. నిజాయితీ, నిర్భీతి, నిర్మొగమాట వర్తనలకు గిటురాయి ఇది! మొదటి హిట్‌లిస్ట్ ఒక మెట్టు విలువ పెంచితే - రెండవ లిస్ట్ ఆయన ప్రతిష్టను పదిరెట్లు పెంచుతుందనడం నిజం.

తమ రాజకీయ ఆధిపత్యం చాటుకోవడానికి ఎస్పీ బదలీ కోసం పట్టుబట్టిన జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు - దాని వల్ల జిల్లాకు జరిగే నష్టాన్ని విస్మరించడం విచారకరం. రౌడీలు, గూండాలు, దాదాలు, దొంగలు, దుర్మార్గులకు సంపూర్ణ స్వేచ్ఛ ప్రదానం చేయాలనుకున్నట్లున్నారు తెలుగు నేతలు.

***

శ్రీనివాసరెడ్డి నెల్లూరులో పుస్తది కేవలం 17నెలలు మాత్రమే అయినా - జిల్లా ప్రజలకు మాత్రం చాలా కాలం గుర్తుండిపోవడం . భాగ్యం. రాజకీయవాదుల జోక్యాన్ని నిర్దాక్షిణ్యంగా తిరస్కరించడంలో ఎప్పుడో 30ఏళ్ల క్రితం జస్పాల్‌సింగ్ అనే అధికారి చూపిన సాహసాన్ని ఇప్పటికీ మనసం చేసుకొంటుంటాం మనం; శ్రీనివాసరెడ్డి కూడా అట్టి జనం మనసులలో నిల్చిపోతారనడం స్తవం కాని వాస్తవం. తమ విధి నిర్వహణలో ఎవరితోనూ రాజీపడక, యముడికి శివుడికి వెరవక, బదలీలకు జంకక, చిత్తశుద్ధితో ప్రవర్తించే అధికారులకు సమాజంలో ఎప్పటికీ గుర్తింపు, గౌరవం, ఆదరణ వుంటాయన్న నిజానికి టివన్. శేషన్, ఎస్ఆర్. శంకరన్, కిరణ్‌బేడి వంటి సాధ్యక్యాలు చాలా వున్నాయి. శ్రీనివాసరెడ్డి గారు కూడా ఇప్పటి వరకు - అదే కోవకు చెందిన మొండి మనిషి. వచ్చిన కొత్తల్లోనే జమీన్‌రైతుకు ఇంటర్వ్యూ ఇస్తూ - "వారు ఎక్కడ ఏ పోస్టింగ్ ఇచ్చినా, ఎన్ని బదలీలు చేసినా, నా పని తీరు మారదు; నిజాయితీ పడలను, నిర్మొగమాటం వీడను, నిర్భీతి విడవను; నా పని తీరు నచ్చని నేతలెవరైనా వుంటే నన్ను ఎప్పుడైనా బదలీ చేసుకోవచ్చు; సంతోషంగా సామాను సర్దుకొని వెళ్లిపోతానే తప్ప బదలీకి భయపడి సర్దుకపోయి పరిస్థితి తలెత్తదు - అని నిక్కచ్చిగా చెప్పాడు. ఏడాది తర్వాత కూడా అదే మాట మీద నిలబడ్డాడు; అందుకు ఆయన్ను అభినందిస్తూ; హార్దికంగా వీడ్కోలు పల్కుతున్నాము.

ఆంధ్రప్రదేశ్ టూరిజం వారు నిర్వహిస్తున్న

నెల్లూరు చెరువులో బోటు షికారు



సింహపురికి మణిహారంగా విలసిల్లే ప్రకృతి అందాలను అందమైన బోటులో విహరించి మధురానుభూతిని పొందండి. నెల్లూరు పట్టణ ప్రజలకు మనోల్లాసాన్ని, ఆహ్లాదాన్ని కల్గించేందుకు వినూత్న తరహాలో దర్గామిట్ట వద్ద నెల్లూరు చెరువు తీరాన **బోటుషికారు** ఏర్పాటు చేయబడినది.

1. స్పీడు బోటు : నలుగురికి రూ. 120 (7 నిమిషాలు)
2. డీలక్స్ బోటు : పెద్దలకు రూ. 20, పిల్లలకు రూ. 15 (20 నిమిషాలు)

త్వరలో వాటర్ స్కూటర్లు, 50 సీట్ల బోట్లు, పెడల్ బోట్లు ప్రవేశపెట్టబడును.
పిక్‌నిక్‌లకు, మేరేజ్ పంక్షన్‌లకు, బర్త్‌డే పార్టీలకు బోట్లు బాడుగకు ఇవ్వబడును.

బోటుషికారు టైమింగ్స్ : ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు

నెల్లూరు నుండి ఆంధ్రప్రదేశ్ టూరిజం వారి సౌకర్యవంతమైన వివిధ యాత్రల వివరాలు

షిర్డియాత్ర (4 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : ఉ. 7.00 గం. బుధవారము
తిరిగివచ్చు సమయం : ఉ. 6.00 గం. శనివారము
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.1,400, పిల్లలకు రూ.1,120
దర్శించు క్షేత్రాలు : షిర్డి, శనిసింగనాపూరు, తుల్జాపూర్

బెంగుళూరు-మైసూరు-ఊటీ యాత్ర (5 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : రాత్రి 9.00 గం. శుక్రవారం
తిరిగివచ్చు సమయం : సా. 6.00 గం. మంగళవారం
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.1,600, పిల్లలకు రూ.1,280
దర్శించు క్షేత్రాలు : బెంగుళూరు, శ్రీరంగపట్నం, మైసూరు, ఊటీ

చెన్నై-మహాబలిపురం-కంచి-తిరుత్తణి (2 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : ఉ. 6.00 గం. సోమ, బుధ, శని
తిరిగివచ్చు సమయం : రా. 9.00 గం. (తరువాతి రోజు)
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.580, పిల్లలకు రూ.470
దర్శించు క్షేత్రాలు : చెన్నై, వి.జి.పి. బీచ్, కాళహస్తి, మహాబలిపురం, కంచి, తిరుత్తణి

శ్రీశైలం (2 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : ఉ. 8.00 గం. (శని, సోమ, బుధ)
తిరిగివచ్చు సమయం : రా. 9.00 గం. (తరువాతి రోజు)
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.480
దర్శించు క్షేత్రాలు: శ్రీశైలం, పాతాళగంగ, పాలధార, పంచదార, శిఖరం, సాక్షి గణపతి, శ్రీశైలం డ్యాం.

మహానంది-మంత్రాలయం (4 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : రా. 8.00 గం. గురువారం
తిరిగివచ్చు సమయం : రా. 9.00 గం. ఆదివారం
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.1,500, పిల్లలకు రూ.1,200
దర్శించు క్షేత్రాలు: మంత్రాలయం, మహానంది, అహోబిలం, బ్రహ్మంగారి మఠం, యాగంటి

తిరుమల (2 రోజులు)

బస్సులు బయలుదేరు సమయం : ఉ. 8.00 గం. సోమ, బుధ, శని
తిరిగివచ్చు సమయం : రా. 9.00 గం. తరువాతి రోజు
ఛార్జీ వివరములు: పెద్దలకు రూ.450, పిల్లలకు రూ.360
దర్శించు క్షేత్రాలు : తిరుమల, శ్రీనివాసమంగాపురం, తిరుచానూరు

పైన తెలిపిన ఛార్జీలు వసతి సౌకర్యములతో కలిపి

ఇతర వివరాలకు క్రింది అడ్రస్సు నందు సంప్రదించండి

ANDHRA PRADESH TOURISM

సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీసు, ఆంధ్రప్రదేశ్ టూరిజం, ఇంటి నం. 24-1-1613, మొదటి అంతస్తు, పోలీస్ ఆఫీస్ రోడ్డు, కస్తూరిబా కళాక్షేత్రం ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు 524 003, ఫోన్ : 306089

ఎ.పి. టూరిజం - హ్యాపి టూరిజం

ఛీ! కీచక సి.ఐ.!!

కంచె చేనుమేసిన చందాన అన్యాయాలను అరికట్టాల్సిన బాధ్యతాయుతమైన పోలీస్ అధికారి అన్యాయానికి ఒడిగట్టిన వైనమిది. నాయుడుపేట సిఐ ఇంట్లో కోనేటి రాజాపాళెం గ్రామానికి చెందిన 22ఏళ్ల వివాహితను ఒక తెలుగుదేశం నాయకుడు పాచి పనికి కుదిర్చారు. ఈ సిఐ గారి కుటుంబం గుంటూరులో వుందట. పది రోజుల క్రితం పనిచేయడానికి వెళ్లిన ఇద్దరు పిల్లల తల్లిని, సిఐ బుగ్గపై కొరికి అఘాయిత్యం చేయబోయారట. సిఐ చేష్టలకు బెదరిన పని మనిషి కేకలకు చుట్టుప్రక్కల ప్రాంతీయులు పోగైనా ఖాకీ డ్రస్ పవర్ దెబ్బకు భయపడి పనిమనిషికి సర్దిచెప్పి పంపేశారట. ఏడాది క్రితం నాయుడుపేటలో బాధ్యతలు తీసుకొన్న ఈ అధికారి ఇప్పటికి ఐదిళ్లు మారాడు. ప్రతి చోటా మహిళా సంబంధమైన గొడవల వల్ల మకాం మార్చాల్సి వచ్చిందట. ఈ సిఐ, మహిళా మండళ్ల నాయకురాళ్లకు, రౌడీషీటర్లకు కేసుల పరిష్కార విషయమై ప్రాముఖ్యత నివ్వడంపై, ఇటీవల ఓ కానిస్టేబుల్ సిఐపై తిరుగుబాటు చేసినట్లు తెలిసింది. ఈ కానిస్టేబుల్‌పై ఎస్‌ఐ సుభాన్‌ను స్పెషల్ రిపోర్ట్ వ్రాయమనగా దీనికి ఆయన ఒప్పుకోకపోవడంతో సిఐకి ఆయనకు మధ్య మనస్పర్ధలు వచ్చినట్లు తెలిసింది. సిఐ చేసిన అఘాయిత్యాన్ని కొందరు నెల్లూరులోని క్రైం స్టాపర్ సెల్‌కు ఫోన్ చేసి చెప్పారట. వున్నతాధికారులకు ఈ విషయం తెలిసినా, సిఐపై చర్య తీసుకోకుండా ఉదాసీనవైఖరి ప్రదర్శించడం న్యాయమా?

కుప్పాన్ని మించిపోదాం!

కార్యకర్తల సభలో సోమిరెడ్డి పిలుపు

ఈసారి జరిగే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గ ఓటర్లు, ముఖ్యమంత్రి నియోజకవర్గం కుప్పాన్ని మించిన మెజార్టీతో గెలిపించాలని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యకర్తలను కోరారు. ఇందుకూరుపేట మండలం డేవిస్ పేట జైనమందిరంలో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశంలో మంత్రి పాల్గొని గ్రామ స్థాయి నుంచి, రాష్ట్ర సమస్యల వరకు అన్నీ ప్రస్తావించారు. మూడు ఎవరిస్తారని చమత్కరించారు. ప్రతి నెల 10, 11తేదుల్లో హైదరాబాద్‌లోని పార్టీ ఆఫీసు నుంచి వీడియో కాన్ఫరెన్స్ నుంచి ప్రతి జిల్లాలోని పార్టీ కార్యకర్తల సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రికి నివేదిస్తానన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఈదూరు రామకృష్ణారెడ్డి, వేణుంబాక శేషాద్రిరెడ్డి, కల్లూరు సుదర్శనరావు, వరిగొండ బాబిరెడ్డి వచ్చి చేరడం వల్ల తెలుగుదేశం పార్టీ బలపడింది. కాంగ్రెస్ పార్టీ అమ్ముల పొది ఖాళీ అయ్యిందన్నారు. ముత్తుకూరులో మినీ స్టేడియం, 30 కోట్లతో కృష్ణాపట్నంలో లెదర్ పార్క్, 10కోట్లతో ముత్తుకూరులో మినీ ఫిషింగ్ హార్బర్, కోడూరు, ముత్తుకూరులలో రెసిడెన్షియల్స్ స్కూల్స్, మైపాడు బీచ్‌కు విహారానికి పర్యాటక శాఖ బోట్లు ఏర్పాటు చేస్తుందన్నారు. సమావేశంలో తాతా నాగేశ్వరరావు, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సురేంద్ర, బద్వేటి కైలాసం ఆదిశేషారెడ్డి, ముసునూరు రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొత్తం మీద కరెంటు గోల పై మంత్రితో తాడోపేడో తెల్చుకోవాలని వచ్చిన కార్యకర్తలు చాప బ్యాగ్ పెట్టడంతో చల్లబడ్డారు.



నెల్లూరు అనిల్ డయాబెటిస్ సెంటర్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అనిల్, వేదికపై వనజాక్ష లక్ష్మి, అనూరాధ, యు.ఎస్.వి. మేనేజింగ్ డైరెక్టర్ జోషి, జెఎల్ఎన్ శర్మ వున్నారు.



నెల్లూరు, బాలాజీనగర్‌లోని వికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న ఎస్వీ శ్రీనివాసరెడ్డి. కూర్చున్నవారిలో స్కూల్ నిర్వాహకురాలు జ్యోతి, ప్రతాప్‌రెడ్డి, లెక్చరర్ శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ ఎస్సై ప్రసాద్, జీడ రవిచంద్ర వున్నారు.

చేయని పనులకు నిధులమేత

జిల్లావార్తలు

గూడూరు డివిజన్‌లోని పంచాయతీరాజ్ శాఖలోని అధికార్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్ల పనులు చేయకుండానే చేసినట్లు ఏడున్నర లక్షల రూపాయల మేర నిధులు స్వాహా చేశారు. చిల్లకూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, మరమ్మత్తులకు ఎఫ్‌డిఆర్, జిల్లా పరిషత్ నిధుల నుంచి ఏడున్నర లక్షల రూపాయలు విడుదల చేశారు. ఈ నిధులలో తీగల పాళెం రోడ్డు మరమ్మత్తులకు లక్షా 20వేలు, లింగవరం నుంచి నర్రావారి పాళెం వరకు రోడ్డు నిర్మాణానికి లక్ష రూపాయలు, వరగలి నుండి మోమిడి గిరిజన కాలనీకి మట్టి రోడ్డు వేసినట్లు 30వేలు, చెరిపూల నుంచి తిప్పగుంటపాళెంకు రోడ్డు వేసినట్లు లక్ష రూపాయలు ఎఫ్‌డిఆర్ నిధులు డ్రా చేసుకొన్నారు. అదే విధంగా జిల్లా పరిషత్ మెయింటినెన్స్ గ్రాంట్ క్రింద మరో మూడు లక్షల రూపాయలను వివిధ రోడ్ల మరమ్మత్తుల పేరిట డ్రా చేసుకొన్నారు. గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ సలహాపై ఆయన అనుచరులకు ఈ పనులిచ్చి అధికారులు, 50శాతం మేర కమిషన్ తీసుకొన్నట్లు తెలిసింది. కలెక్టర్ చిల్లకూరు మండలంలో ఎఫ్‌డిఆర్, జిల్లా పరిషత్ నిధుల ద్వారా ఏ రోడ్లు వేశారో ఒకసారి పరిశీలిస్తే మొత్తం విషయాలు బయటపడతాయి.

స్మగ్లరను వదలి వడ్రంగులపై జులుం!

అటవీ శాఖాధికారులు రాపూరులో అటవీ సంపద దోచుకొనే స్మగ్లర్లను వదలి వడ్రంగులపై తమ ప్రతాపం చూపిస్తున్నారు. రాపూరు అడవుల నుంచి ఎర్రచందనం, వన్యమృగాల చర్మాలు, వుసిరిక, మారేటి గడ్డలు ప్రతి నిత్యం లారీల్లో స్మగ్లర్లు చెన్నైకు తరలిస్తుంటారు. వీరు అటవీ శాఖాధికారులకు భారీ మొత్తాలు లంచాలుగా ఇవ్వడం వల్ల ఈ విషయాలను వారు పట్టించుకోరు. ఇటీవల కొత్త అటవీ శాఖాధికారి బాధ్యతలు చేపట్టారని రాపూరులో కొయ్య పనిచేసే వడ్రంగుల ఇళ్లపై అటవీ శాఖాధికారులు దాడులు మొదలెట్టారు. అడవి కొయ్యలున్నాయని ఒక్కొక్కరి వద్ద మూడు వేల రూపాయల లెక్కన లంచాలు వసూలు చేసి మూడు వందలకు రశీదులిచ్చి మిగతా మొత్తం తమ జేబుల్లో వేసుకొన్నారు. ఎవరో ఒకరు తెచ్చిచ్చిన కొయ్యతో తాము పనిచేస్తుంటామని తమపై వేధింపులాపి స్మగ్లర్లపై అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకొంటే బాగుంటుందని వడ్రంగులు చెబుతున్నారు. లంచాల కోసం అటవీ శాఖాధికారులు మరీ ఇంత కక్కుర్తి పడడం న్యాయం కాదు.

నరుకూరులో న్యాయవిజ్ఞాన వేదిక

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి నేతృత్వంలో నరుకూరు వాసవీ వృద్ధాశ్రమం ఆవరణలో న్యాయవిజ్ఞాన వేదిక 30తేది ఏర్పాటయ్యింది. అదనపు జిల్లా జడ్జి జి.కృష్ణమోహన్‌రెడ్డి అధ్యక్షత జరిగిన సదస్సులో జిల్లా జడ్జి

కొరవ 12వ పేజీలో

రోజ్‌గార్ బియ్యం 5 లక్షల టన్నులు

సంపూర్ణ రోజ్‌గార్ యోజన పథకం క్రింద రాష్ట్రానికి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు త్వరలో విడుదల చేస్తున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎం.వెంకయ్యనాయుడు చెప్పారు. మంగళవారం వెంకయ్య నాయుడు గూడూరులోని పినాకినీ గ్రామీణ బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ సంవత్సరం 70వేల కోట్ల రుణ సౌకర్యం కల్పించాలని బ్యాంకులకు ఆదేశాలిచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల సౌకర్యార్థం సబ్సిడీతో గోడౌన్స్ సౌకర్యం కల్పించారని చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ఈ యేడాది 12లక్షల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజీలు దేశంలో నిర్మిస్తున్నట్లు వివరించారు. పనికి ఆహార పథకం క్రింద దేశంలో 31లక్షల టన్నుల బియ్యం కేంద్ర అన్ని రాష్ట్రాలకు విడుదల చేయగా అందులో 16.50 లక్షల టన్నులు ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ట పరచడానికి అఖిల భారత పంచాయతీరాజ్ సమ్మేళన్‌ను ప్రధానమంత్రి ఏప్రిల్ 5,6తేదుల్లో కలకత్తాలో సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీల వికేంద్రీకరణకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. పొదుపు లక్ష్మి గ్రూపులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు తయారు చేసిన ఉత్పత్తులకు

వెంకయ్యనాయుడు

మార్కెటింగ్ సౌకర్యం కల్పించను నెల్లూరులో గ్రామీణ ఉత్పత్తుల మార్కెటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనంతరాము, పినాకినీ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ శ్రీహరి, గూడూరు మునిసిపల్ ఛైర్మన్ కల్పలత పాల్గొన్నారు.

పోస్టు మార్టం గదిలేక ఇక్కట్లు

నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం గది లేక పోవడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జాతీయరహదారి మీద నాయుడుపేట వుండడం వల్ల ఏదైన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు శవాలను ఈ ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఆస్పత్రిలో పోస్టుమార్టం గది లేక పోవడం వల్ల ఒక మూల తెచ్చి శవాలను వేసేస్తారు. సాయంత్రం వేళ పోస్టు మార్టం చేయను డాక్టర్లు ముందుకు రాకపోవడం వల్ల శవాల కన్నా కాపలావుండే వారికి, పోలీసులకు చావొచ్చి పడుతుంది. పోస్ట్‌మార్టం గది నిర్మాణానికి 50వేల రూపాయలు సరిపోతాయి. నాయుడుపేట అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పరసా రత్నానికి ఈ చిన్న సమస్య గూర్చి ఎవరు చెప్పలేదేమో? చెప్పినా చిన్నది కాబట్టి పట్టించుకొన్నట్లు లేదు.

ఎవరికెంతో అంతే ఇస్తా

నా అందచందాలను ఎవరికెంత చూపించాలో అంతే చూపిస్తానంటోంది కొత్త హీరోయిన్ బిపాషాబసు. తెలుగు ప్రేక్షకులను 30శాతం, హిందీ సీమలో 50శాతం వళ్లు చూపితేచాలని, అదే హాలీవుడ్‌లో అయితే పూర్తిగా గుడ్డలు విప్పే

అందాల విందుపై బిపాషా బసు

సినా పట్టించుకోరని, అది వాళ్లకు నచ్చుతుందని చెప్పింది. అందువల్ల ప్రాంతాన్ని బట్టి, అందాన్ని ఆస్వాదించే ప్రజలను బట్టి వంపుసొంపులను తెరమీద ఆరబోస్తానని చెబుతోంది. నటి అన్నాక అన్నీ భాషల్లో నటించాలి; ఎక్కడెలా వుండాలో నేర్చుకోవాలంటుంది బిపాషా బసు. హిందీ చిత్రాలు అతినటి, రాజ్ చిత్రాల ద్వారా శృంగార తారగా పేరు తెచ్చుకున్న బసు సెక్సీగా కనిపించడం విషయమై వివరించింది. బాలీవుడ్ సినిమాల్లో ఏ మేరకు సెక్సీగా నటించాలో నాకు తెలుసు. ఆ మోతాదు మించితే ఇక్కడ అసభ్యంగా వుంటుంది. నేను పరిమితులను దృష్టిలో వుంచుకొని దుస్తులు ధరిస్తాను. అదే నేను ఒక హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నానని కోండి. అక్కడ దుస్తులకు సంబంధించి ఎలాంటి ఆంక్షలూ వుండవు. హాలీవుడ్ చిత్రాల్లో ఎలా నటించాలో అలా నటించాలి. బాలీవుడ్, ఇతర ప్రాంతీయ భాషల చిత్రాల్లో ఎలా నటించాలో తెలుసుకొంటే చేతిలో సినిమాలుంటాయని భాష్యం చెబుతుంది.



`మనం'లో మానస, దినేష్

షాలినికి భర్త మాలిష్

బాలనటిగా పలు చిత్రాల్లో నటించిన షాలిని యుక్త వయస్సు వచ్చాక సఖి, అమర్కలమ్ చిత్రాల్లో మాత్రమే నటించింది. అమర్కలమ్ చిత్రంలో హీరో అజిత్, షాలినిల మధ్య చిగురించిన ప్రేమ, ఆ సినిమా షూటింగ్ ముగిసే సరికే వాళ్లను దంపతులను చేసింది. చెన్నైలోని విలేఖరులు ఆమె కాపురం ఎలా సాగుతుందని అడిగితే ప్రేమికుడి కన్నా భర్తగా అజిత్ ఇంకా బాగా నచ్చాడని చెప్పింది. ఇంట్లో ఒక పని చేయను. భోం చేయడానికి ప్లేట్ కూడా తీసుకోకుండా డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చొంటాను. ఆయనే ప్లేట్ తెచ్చి మరీ కొసరి తినిపిస్తారు. ఎక్కడి వస్తువులు అక్కడ వేసేయడం నాకు అలవాటు. అజిత్ షూటింగ్ నుంచి వచ్చాక వాటిని నీట్‌గా సర్దుతాను. ఉదయాన్నే నిద్ర లేవడం నాకు అలవాటు లేదు. ఆయన షూటింగ్ వెళ్తూ బ్రెడ్ టోస్ట్, కాఫీ రెడీ చేసి పెట్టి పెడుతుంటారు. ఇంత మురిపంగా భార్యను చూసుకొనే భర్త దొరకడం అదృష్టం కాదంటారా అని ఎదురు ప్రశ్నించే సరికి అడగి పోవడం విలేఖరుల వంతయ్యింది.

టాబుతో హుస్సేన్ చిత్రం

ప్రముఖ చిత్రకారుడు, హైదరాబాద్‌లో స్థిర నివాస మేర్పచుకొన్న ఎం.ఎఫ్. హుస్సేన్, మాధురీ దీక్షిత్ హీరోయిన్‌గా పెట్టి తీసిన గజగామిని చిత్రం విడుదలకు ముందు సంచలనం సృష్టించింది. కాని విడుదలయ్యాక అందరి అంచనాలు తారుమారు చేస్తూ అట్టర్‌ప్లాప్ అయ్యింది. కాని హుస్సేన్‌లో ఏ మాత్రం ఉత్సాహం తగ్గలేదు. మీనాక్షి పేరుతో టాబును హీరోయిన్‌ను చేసి కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. జై సల్మేర్‌లో షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రానికి ఎ.ఆర్.రెహమాన్ సంగీత దర్శకుడు. సంతోష్ శివన్ ఛాయాగ్రాహకుడు. ఈ చిత్రం మూడు పాటలు హైదరాబాద్‌లో చిత్రీకరిస్తారని హుస్సేన్ చెప్పారు.

వంపుల్లోనూ వయ్యారం ఉంది

వంపు సొంపులతో ఇంత కాలం నెట్టుకొచ్చిన రంభ తనలో అందాలనే కాకుండా, నటనను కూడా గుర్తించమని కోరుతుంది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన రంభ తనను శృంగార నాయకి అనే చట్రంలో ఇరికించవద్దంటుంది. నన్ను ఎవరైనా గ్లామర్ నటి అని మెచ్చుకొంటే నేను కాదనను. కాని నాలో కేవలం గ్లామర్ మాత్రమే వుందా? ఇప్పటికి 75 చిత్రాల్లో నటించగలిగానంటే నాలో కాస్త యినా నటనా సామర్థ్యం లేదంటారా? నటనను నిర్వచించాల్సి వచ్చినప్పుడు కొందరు అప్పటికప్పుడు డైలాగులు చూసుకొని స్పాంటేనియస్‌గా చేస్తారు. మరికొందరు ముందే సీన్ పేపర్ అడిగి తీసుకొని తదనుగుణంగా ప్రిపేర్ అయ్యి వస్తారు. నేను షూటింగ్‌కు వచ్చాక సీన్ చెప్పాగానే టేక్‌లు తీసుకోకుండా ఓకే చేస్తాను. నాకు ఏదో ఒక కిరీటం పెట్టేసి ప్రక్కకు తోయకుండా కేవలం నటినంటే చాలంటుంది రంభ.

లయపై ఫిర్యాదు చేసిన గజరాజు

కొన్ని చిత్రాల్లో కథానుగుణంగా జంతువులు కూడా ప్రముఖ పాత్రలు పోషిస్తుంటాయి. తమిళ చిత్రం శ్రీ పట్టారి అమ్మన్‌లో విజయశాంతి అమ్మవారి పాత్ర పోషిస్తుంది. ఏనుగు మీద సవారిచేస్తూ

హైదరాబాద్ సినిమా వార్తలు

అమ్మవారు గా విజయశాంతి ఈ చిత్రంలో కనపడుతుంది. దీని కోసం తెన్‌కాశి నుంచి ఒక ఏనుగును తెచ్చి విజయశాంతి చేత దానికి రోజూ బెల్లం, అరటిపళ్లు, చెరకు గడలు తినిపించి మచ్చిక చేశారు. ఈ చిత్రంలో మరో భూమిక పోషించే హీరోయిన్ `లయ' కథానుసారంగా ఒకసారి విజయశాంతిని కొట్టే సన్నివేశం షూటింగ్ చిత్రీకరిస్తున్నారు. ఇది గమనించిన గజరాజు పట్టరాని కోపంతో సంకెళ్లు తెంచుకొని ముందుకురికి లయను తొండంతో కొట్టిందట. ఈ దెబ్బకు లయ మూర్ఛపోయింది. యూనిట్‌లో సభ్యులు సపర్యలు చేసాక ఏనుగుమ షూటింగ్ నుంచి పంపాకే మళ్లీ తిరిగి ఈ సన్నివేశంలో నటించింది లయ.

మనోరమకు కమల్ సాష్టాంగ ప్రమాణం

తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించిన మనోరమ ఇప్పటి వరకు దక్షిణాది భాషల్లో వెయ్యి చిత్రాల్లో నటించి ప్రపంచంలోనే నటిగా అరుదైన రికార్డు సృష్టించారు. పద్మశ్రీని కూడా ఈ యేడు అందుకొన్న మనోరమను తమిళ చిత్ర సీమ ఇటీవల ఘనంగా సత్కరించింది. ఈ సన్మాన సభలో నిత్యనూతన నటుడు కమల్‌హాసన్ మనోరమకు సాష్టాంగ ప్రమాణం చేశారు. రాధిక, శరత్‌కుమార్

తొలవ 11వ పేజీలో

అమ్మ పాత్రలైనా ఇవ్వండి

ప్రేమసాగరంలో హీరోయిన్‌గా నటించిన యువకుల మది దోచిన నళిని ఆ తర్వాత ప్రేమ వివాహం చేసుకొంది. కవల పిల్లలకు జన్మనిచ్చిన ఆమె 15ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ కనకలక్ష్మి వ్రత మహిమ చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం పాట్ గ్యాప్‌లో మాట్లాడుతూ నటిగా బిజీగా వున్నప్పుడు మార్పు కావాలనిపించి పెళ్లి చేసుకొన్నాను. పద్నాలుగేళ్లు కాపురం చేశాక మళ్లీ మార్పుకోరుకొని కెమరా ముందుకు వచ్చాను. సినీ పరిశ్రమలో ఇప్పుడు సృజనాత్మక ధోరణి ఎక్కువగా వుంది.

నళిని

కొత్త దర్శకుల నుంచి ఇంకా నటనను నేర్చుకోవాలనుంది. నా పర్సనాలిటీకి ప్రస్తుతం తల్లి వేషాలు తప్ప మిగతావి కొప్పవు. అక్క, వదిన పాత్రలు ఇచ్చినా నటిస్తానంటుంది.

ఒకరి విషయాలు మనకెందుకు?

అశోక ఫేం కరీనాకపూర్ మరొకరి వ్యక్తిగత జీవితంలోనికి తొంగి చూడడం సభ్యత కాదంటుంది. ఇది మంచి పద్ధతి కాదు. ఎవరి వ్యక్తిగత జీవితం వారిది. నా వ్యక్తిగత జీవితంలోనూ మరొకరు కల్పించుకోవడం నాకు ఎంత మాత్రం ఇష్టం వుండదు. ఎవరినైనా వేలెత్తి చూపేముందు నీ చేతికున్న మిగిలిన నాలుగువేళ్లూ నీవైపే తిరిగి వుంటాయని గుర్తుంచుకొంటే ఏ ఒక్కరు మరొకరి విషయాల్లో జోక్యం చేసుకోరంది. తన విషయాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని ఎంత చక్కగా చెప్పిందో చూడండి.

హీరోయిన్ల మధ్య గట్టి స్నేహ బంధం

ఇద్దరు హీరోయిన్లు తెరపై మంచి స్నేహితురాళ్ల మాదిరి నటించగలరేమో కాని నిజజీవితంలో కలసి వుండడం అరుదు. అయితే హీరోయిన్లు దియా మీర్జా, అమృత అరోరాలు మాత్రం సినిమాలకే పరిమితం కాకుండా ఒకరింటికి మరొకరు వెళ్లడం, గంటల తరబడి కబుర్లలో మునిగి తేలుతున్నారు. ఈ కబుర్లలో సల్మాన్‌ఖాన్, ఐశ్వర్య మధ్య బెడిసిన సంబంధాల

తొలవ 11వ పేజీలో

`ఆది' చాలా బాగుంది

తన సొంత కథతో కొత్తథర్శకుడు వి.వి.వినాయక్ `ఆది' చిత్రాన్ని రూపొందించాడు. రాయలసీమ ఫ్యాక్షనిజం నేపథ్యంలో ప్రేమ, పగ, ప్రతీకారాలు మూడింటిని మేళవించే `ఆది' చిత్రం కథానాయకుడి పేరుఆదికేశవరెడ్డి, అందరూ అతన్ని ముద్దుగా `ఆది' అని పిలుస్తుంటారు. కాలేజీలో అల్లరి కుర్రాడుగా కనిపిస్తాడు. చిన్నతనం నుండి తాను అనుకున్నది పట్టుదలతో సాధించే మనస్తత్వం అతనిలో జీర్ణించుక పోయింది. ఆ కుర్రాడి తండ్రి ఫ్యాక్షనిస్టు నాగిరెడ్డిని (రాజన్ పి.దేవన్) హత మార్చాలనుకుంటాడు. ఆ ప్రయత్నంలో అతను విఫలుడవుతాడు. నాగిరెడ్డి ఉక్కుపాదం క్రింద నలిగిపోతాడు. దాంతో ఐదేళ్ల వయసులోనే తండ్రికి దూరమైన ఆది, తన బాబాయి (చలపతిరావు) ఆదరణలో పెరుగుతాడు. నందిని (కీర్తిచావ్లా) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆమె కూడా అతన్ని గాఢంగా ప్రేమిస్తుంది.

తన తండ్రి పట్ల ఫ్యాక్షనిస్టు నాగిరెడ్డి జరిపిన దురాగతం అనుకోకుండా ఆదికి తెలుస్తుంది. ఆ క్షణాన అతనిలో పగరగిలి పోతుంది. నాగిరెడ్డి మీద ప్రతీకారం సాధించాలన్న పట్టుదల అతనిలో ఏర్పడుతుంది. అదే సమయంలో తాను ప్రేమించిన నందిని తన కుటుంబ శత్రువైన నాగిరెడ్డి కూతురని తెలుసుకుంటాడు. అతను ఆలోచనలో పడిపోతాడు. నందిని కూడా అదే స్థితికి వస్తుంది. తన కుటుంబాన్ని హతమార్చాలనుకున్న ఒక వ్యక్తిని

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

అసలు విషయం తెలియక నందిని ప్రేమిస్తుంది. ఆది, నందిని ఈ ఇద్దరు ప్రేమికులు ప్రేమ, పగ, ప్రతీకారాల పట్ల సంఘర్షణలో చిక్కుకుంటారు. ప్రేమ కోసం పగ, ప్రతీకారాలను త్యజించాలా? పగ, ప్రతీకారాలు సాధించేందుకు ప్రేమను త్యాగం చెయ్యాలా? ఈ సమస్య పరిష్కారం కోసం తీసుకునే నిర్ణయాలతో కొరవ చిత్రం ఆసక్తికరంగా సాగి సుఖాంతమవుతుంది.

కథ మొత్తం ఆది పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఆ పాత్రను ఎన్టీఆర్ పోషించాడు. కాలేజీ వాతావరణంలో ఏ బాధ్యతలూ లేకుండా ఆకతాయిగా, అల్లరితో తిరుగుతూ, ప్రేమించిన అమ్మాయితో ఆడుతూ పాడుతూ ఎన్టీఆర్ సరదాగా కనిపించాడు. అలాంటి పసందైన పసివాడు ఫ్యాక్షనిస్టు నాగిరెడ్డి క్రూరత్వానికి గురైన తన తండ్రి విషాదం తెలుసుకున్నప్పుడు ఎన్టీఆర్ స్పందించిన తీరు, పగ, ప్రతీకారం రగిలించి తనలోని ప్రతి రక్తపు చుక్కను పరవళ్లు తొక్కించిన తీరు, తన విరోధిని హతమార్చాలన్న లక్ష్యం పట్ల అతను దృష్టి నిలిపి తన మానసిక స్థైర్యాన్ని, శారీరక బలంగా మలుచుకున్న పట్టును ఎన్టీఆర్ చక్కగా వ్యక్తపరిచాడు. తన కుటుంబ శత్రువైన ఒక ఫ్యాక్షనిస్టు రక్తం పంచుకొని, ఫ్యాక్షనిస్టు పడగ నీడలో పెరిగిన అమ్మాయిని ప్రేమించానని తెలుసుకున్నప్పుడు, పగ, ప్రతీకారాలకు ప్రేమ మిళితం కావటంతో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సంఘర్షణను ఎన్టీఆర్ సమర్థవంతంగా చూపాడు.

తొలవ 11వ పేజీలో

వారఫలాలు


6.4.2002తేది నుండి 12.4.2002తేది నుండి మీనంలో రవి, బుధులు; 10తేది నుండి మేషంలో బుధుడు, శుక్రులు; వృషభంలో శని, రాహు, కేతువులు; మిథునంలో గురువు; వృశ్చికంలో కేతువు; మకర, కుంభ, మీనాలలో చంద్రుడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఖర్చులసు అదుపులో పెట్టుకొనేందుకు కష్టపడతారు. ఆదాయం సరిగా ఉండదు. ఏ పనికి సమయం సరిగా కలసిరాదు. వ్యవసాయదారులు, వాణిజ్య వర్గాలు ఆర్థిక చిక్కులలో పడతారు. తండ్రివర్గ బంధువులకు మంచి పరిస్థితులుండవు. ఉద్యోగులకు శ్రమ ఎక్కువ. అధికారుల వల్ల ఇబ్బందులుంటాయి. ఆరోగ్యం సరిగా ఉండదు. కుటుంబ సభ్యులందరకు అనారోగ్య బాధితులుంటారు. శుభకార్య ప్రయత్నాలకు ఆటంకాలు, రుణవత్తిడులు, వస్తు నష్టం ఉంటుంది. ఇతరులతో తగాదాలు వస్తాయి.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర1,2పాదాలు)

వాణిజ్య, వ్యవసాయ రంగాల వారికి కష్టనష్ట కాలమిది. రాజకీయ పలుకుబడి ప్రాబల్యం బాగుంటుంది. పనులు అనుకూలంగా జరుగుతాయి. కాని తొందర ఎక్కువ. మనస్తిమితం తక్కువ. గౌరవ మర్యాదలు బాగుంటాయి. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలు, అనుకోని ప్రయాణాలు తగలవచ్చును. ఉద్యోగులకు గుర్తింపు, గౌరవాలతో పనిభారం ఎక్కువగా వుంటుంది.



మిథునం

మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆదాయం బాగుంటుంది. కొన్ని అదనపు ఖర్చులు, ప్రయాణాలు తప్పవు. వ్యవహారాలందు అనుకూలత, వస్తు, వాహన కొనుగోలు తప్పవు రుణం ఇంచేవారికి కొంత నిరాశ ఉంటుంది. ధైర్యం, కుటుంబ సఖ్యత బాగుంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. డబ్బు నిర్భంధాలై పనులు జరిగిపోతాయి. స్వల్పంగా ఉదరకోశ రుగ్మతలుంటాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరగడం, అధికారులకు కొద్దిగా మనస్సు కష్టం కలగడం, రాజకీయ వర్గాలకు మంచి ఆధిపత్యం ప్రాబల్యం ఉంటుంది. రావలసిన బాకీలు లభిస్తాయి. గుర్తింపు, గౌరవాలు పొందుతారు. క్రయవిక్రయ వ్యాపారం చేసే వారికి ఆదాయం బాగుంటుంది. ఉద్యోగావకాశాలున్నాయి.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

పనులు సక్రమంగా జరగక చికాకు పడతారు. కొత్త వ్యాపార ప్రయత్నాలు స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలకు ఆటంకాలు కలుగుతాయి. అధికారుల కోపం చవిచూడాల్సి రావచ్చును. ఉద్యోగ నిర్వహణలో జాగ్రత్త అవసరం, కళా, సాంస్కృతిక, రాజకీయ రంగాల వారికి ప్రోద్బలం ఉండదు. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఆదాయానికంటే ఖర్చులు ఎక్కువగా వుంటాయి.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

కుటుంబంలో కొద్ది విభేదాలు దొర్లుతాయి. ఇతరుల కొరకై ఖర్చు పెట్టుట, రుణాలు, హామీలు ఇవ్వడం జరుగుతుంది. అనుకున్న పనులు పూర్తికాగలవు. కొత్త ఆలోచనలు, వ్యాపార విస్తరణకు అవకాశాలు వస్తాయి. ఉద్యోగార్హులకు అవకాశాలు, అధికారుల సహకారం, ఉద్యోగులకు ఎక్కువ పనిభారం ఉంటుంది. రాజకీయ ప్రఖ్యాతి, సన్మానాలు, సభలలో పాల్గొనడం జరుగుతుంది. విలువైన వస్తువులు కొంటారు. శ్వాసకోశ రుగ్మతలుంటాయి. బంధువియోగ వార్తలు, కోర్టు వ్యవహారాలలో అభిశంసన ఉంటుంది. అచ్చిరాని పనులు ఒకటి రెండు చేస్తారు.

పంచాంగం

ఏప్రిల్ తిథులు

12తేదితో వృష సంవత్సరం పూర్తి, 13తేది నుండి చిత్రభాను సంవత్సరం, ఉగాది

ఫాల్గుణ బహుళ

తేది6శని నవమి ఉ 10.56గం.వ
తేది7ఆది దశమి ఉ 12.55గం.వ
తేది8సోమ ఏకాదశి సా 3.13గం.వ
తేది 9 మంగళ ద్వాదశి సా 5.42
తేది10బుధ త్రయోదశి రా 8.12
తేది11గురు చతుర్దశి రా10.36గం.వ
తేది12శుక్ర అమావాస్య రా12.51గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.పి.



తుల

(చిత్ర3,4పాదాలు,స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనాలి. ఉదరకోశ రుగ్మతలుంటాయి. అనుకోని ఖర్చులుపైన బడగలవు. ఆర్థికభారం పెరుగుతుంది. చేస్తున్న పనులలో పొరపాట్లు దొర్లవచ్చును. బంధువర్గంలో అనారోగ్య బాధితులు. ఆర్థిక బాధితులు ఏర్పడతారు. రాజకీయ వర్గాలకు గడ్డుకాలం. సాంస్కృతిక కళాకారులకు ప్రోద్బలం ఉంటుంది. అధికారవర్గ బాధలు ఉద్యోగులకు తప్పవు. కుటుంబంలో కొద్ది కొద్దిగా సమస్యలు ప్రారంభం కాగలవు.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం, ఆర్థిక స్థితి బాగున్నా కొద్దిగ రుణాలు చేయక తప్పదు. కష్టానికి తగిన ఫలితం ఉంటుంది. శుభకార్య నిర్ణయాలు జరగవచ్చును. గౌరవ సన్మానాలు పొందడం, పెట్టుబడి రంగాలలో భాగస్వామి చేరడం, కొత్త వస్తు వాహనాలు కొనడం జరుగుతుంది. ఉద్యోగులకు మంచి గుర్తింపు, అదనపు ఆదాయం ఉంటుంది. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. ఉద్యోగార్హులకు అవకాశాలు రావడం, ఇతరులకు సహాయపడటం జరుగుతుంది.విద్యాప్రగతి బాగుంటుంది.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వాణిజ్య పారిశ్రామిక రంగాల వారికి పెంపుదల బాగుంటుంది. డబ్బు చలామణిలో పెరుగుదల ఉంటుంది. ఖర్చులు కూడా అనుకోని విధంగా ఉంటాయి. కుటుంబ సభ్యులకు గాని, మీకు గాని ఆరోగ్యం బాగుండదు. బంధువులతో చిన్న విభేదాలుంటాయి. రాజకీయ పలుకుబడి, పలుపురిలో గుర్తింపు బాగుంటుంది. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో లాభాలు, ఇంట శుభకార్య ప్రయత్నాలు అనుకూలం గావడం, స్వల్ప ఉద్యోగ లాభం, ఉద్యోగులకు బాధ్యతల భారం పెరగడం ఉంటుంది.



మకరం

(ఉత్తరాషాడ2,3,4పాదాలు, శ్రవణ,ధనిష్ట1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వివాదాలు రాజీ చేసుకొంటే మంచిది. శ్రమకు తగ్గ ఫలితం, కార్యసాఫల్య వార్తలు వినడం జరుగుతుంది. న్యాయపరంగా చర్యలు చేపట్టగలరు. ఆశించే రుణసౌకర్యాలు పొందడం, రాజకీయంగా పెద్దల పరిచయం పెంచుకొనడం, ఉద్యోగ నిర్వహణలో గుర్తింపు పొందటం, శుభకార్య ప్రయత్నాలు చేయడం, ఉద్యోగార్హులకు లాభాలుంటాయి. కుటుంబ సౌఖ్యం, వారం మొదట్లో ప్రయాణాలు, కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది.



కుంభం

(ధనిష్ట 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2 3పాదాలు)

ప్రతి విషయంలో అనుమానాలు భయాలుంటాయి. ఆరోగ్యం కూడా జాగ్రత్తగా కాపాడుకొనాలి. ఆదాయం తృప్తికరంగా వున్నా, అదుపులేని అనవసర ఖర్చులుంటాయి. కార్యానుకూలత ఉంటుంది. పెట్టుబడులు, పేర్ల విషయంలోగాని, వాణిజ్య విస్తరణావకాశాల విషయంలోగాని ప్రోత్సాహం బాగుంటుంది. రాజకీయ ప్రాబల్యం ఉంటుంది. ఉద్యోగులు, కొత్త వస్తువులు కొంటారు.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త పనులు ప్రారంభించడం, వ్యాపార భాగస్వామ్యం పొందడం, కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. కొత్త ఉద్యోగావకాశాలు రావడం, స్థాన మార్పులు, ఉద్యోగుల గుర్తింపు గౌరవాలు బాగుంటాయి. ఆదాయం పెరుగుతుంది. వారం మొదట్లో ప్రయాణాలు, రాజకీయ పలుకుబడి పెరగడం, న్యాయపరమైన విషయాలలో అనుకూలత ఏర్పడటం జరుగుతుంది. ఉద్యోగులకు గుర్తింపు, అధికారుల వద్ద అనుకూలత ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. రుణాల పరిష్కారాలుంటాయి. ఇతరులను నొప్పించకుండా మెలగండి.

జనవాణి

3వ పేజీ కొరవ

సామాన్య ప్రజలకు ఏ మాత్రం అందుబాటులో లేవు. నియంత్రణ ధరల విధానాన్ని ఎత్తివేసినందువల్ల ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. సబ్సిడీలను ఎత్తివేయడం మినహా మరో మార్గం లేదని ప్రభుత్వం చేస్తున్న వాదనల్లో పసలేదు. అనవసర పథకాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో పోల్చితే సబ్సిడీలకు ఇస్తున్నది పెద్ద మొత్తం కాదు.

నెల్లూరు — కె.కరుణాకర్

గుజరాత్ సర్కార్‌పై కేంద్ర ప్రభుత్వ ప్రేమ

గుజరాత్‌లో దారుణ మారణ కాండ నిత్యకృత్యమై పోయింది. దీన్ని అరికట్టే దిశగా ఆ రాష్ట్రంలో వున్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం లేదు. రాష్ట్ర బిజెపి మంత్రులు బహిరంగంగా హిందువులను మాత్రమే కాపాడమని పోలీసులకు ఆదేశాలు జారీ చేయడం ఘోరం. గుజరాత్‌లో ఇప్పటి వరకు కొన్ని వేల మంది ముస్లిం పౌరులు మత విద్వేషాగ్నిలో పడి మాడి బూడిదగా మారారు. ముస్లిం మహిళలపై అత్యాచారాలు నిత్య కృత్యమైమయ్యాయి. ముస్లింల ఆస్తులు విచ్చలవిడిగా దోచుకొంటున్నారు. ముఖ్యమంత్రి నరేంద్ర మోడి గోద్రా సజీవ దహనకాండకు హిందూ మతోన్మాదులు ప్రతీకారం తీర్చుకోవడం తప్పుకాదని మాట్లాడం కన్నా ఘోరం ఇంకొకటి లేదు. కేంద్ర ప్రభుత్వ సారథి ప్రధాని వాజ్‌పేయి ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పి వంటి మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా మారి గుజరాత్ దుర్మార్గాలు తనకు కన్పడనట్లు కళ్లు మూసుకొని కవితలు వ్రాసుకోవడం బాధాకరం. మైనార్టీల ఉద్ధరణకు స్వాతంత్ర్యం వచ్చాక ఏ పార్టీ ప్రయత్నించక పోయినా సమస్యలు ఉత్పన్న మైనప్పుడు వారికి సంబంధించిన ప్రతి దాన్ని ధ్వంసం చేసి బిచ్చగాళ్లను ప్రత్యేక హక్కులు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం తగదు.

నెల్లూరు — షేక్ ముజీర్

పశువైద్యంఅందడంలేదు

రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో పశువైద్య శాలలున్నాయి. వీటిలో అనుభవజ్ఞులైన డాక్టర్లు, సిబ్బంది పని చేస్తూ, జీతాలు తీసుకొస్తూ, కానీ వీరు ఆస్పత్రులకు వారం, పదిరోజులకు గానీ రావడం లేదు. గతంలో పశువైద్యులు ప్రతి నిత్యం ఒక గ్రామంలో పర్యటిస్తూ పశువులకు వైద్యం చేసేవారు. ఇప్పుడా స్థితి లేదు. వేలకు వేలు జీతాలు తీసుకొనే పశు వైద్యులు, నోరు లేని పశువులకు నిత్యం అందుబాటులో వుండి వైద్యం అందించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

కుల్లూరు — సాధు కృష్ణప్రసాద్

దేశం గర్వించతగ్గ మహిళా సంఘం

శిలాన్యాస్ కార్యక్రమం రోజు హైదరాబాద్ పాతబస్తీలో లౌకికవాదులు, మతచ్ఛాందసవాదులు, కల్లోలాలు సృష్టించవచ్చని తలచి `కోవా' మహిళా సంఘ సభ్యులు మానవహారంగా నిలబడి ఎన్నో ఉపద్రవాలను ఆపారు. ఈ సంస్థలో సభ్యులుగా వున్న మహిళల్లో హిందూ, ముస్లింలున్నారు. వీరి మూలంగా పాతబస్తీలో అల్లర్లు ఆగాయంటే సామాన్య విషయం కాదు. మానవత్వం కన్నా మతం గొప్పది కాదన్న విషయాన్ని గుర్తు చేసేలా ఇటువంటి మహిళా సంఘాలు అన్నిచోట్ల ఏర్పడాలి. ఇవి నామ మాత్రపు సంఘాలు కాకుంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది.

నెల్లూరు — సోలా జానకీదేవి

50 ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

బజారు ధరలు

మొలగొలుకులు పుట్టి1కి	233-13-3
జొన్నలు పుట్టి 1కి	300-0-0
పచ్చపెసలు	17-0-0
చింతపండు వీశ1కి	0-6-0
మంచిబెల్లం వీశ1కి	0-6-0
దేశ మిర్చి	1-8-0
వేరుశనగనూనె	1-13-0
బంగారు సవర	69-0-0
వెండి తులం1కి	1-10-0

పల్లెటూళ్లు

తురిమెర్ల యువకుని మరణం

మేకలు కనపడనందున ఎలక్ట్రిక్ స్తంభం ఎక్కి, తీగలు పట్టుకొన్న ఒక యువకుడు అకాల మృత్యువు వాతపడ్డాడు. ఈ విధంగానే ఇది వరకు చాలా మంది అమాయకులు ప్రాణాలు పొగొట్టుకొన్నారు. థర్మల్ స్టేషన్ తీగలు పోయే ప్రతి గ్రామంలో, వీటి ప్రమాదాన్ని గూర్చి దండోరా ద్వారా చాటించడం అత్యవసరం. ఆయా తహసిల్దార్లు గానీ, కలెక్టర్ గాని ఈ పనిని తక్షణం జరిపించవలెను.

బుచ్చి డాక్టరు

డాక్టరు, కాంపౌండరు ఇద్దరు పేదలకుపకరించడం లేదని ఒకరు వ్రాస్తున్నారు. అదేమిటో విచారించి చెబుతాము.

మడమనూరు బస్సు

రాకపోకలు నిర్ణీతంగా లేవంటాడు, శ్రమపడ్డ ఒక ప్రయాణీకుడు! ప్రాప్రయిటర్లు దీనిని గమనించి, ఫిర్యాదుకు అవకాశం లేకుండా చేయవలెను.

ప్రకటన

యిందుమూలముగా తెలియజేయడ మేమనగా నా కక్షిదారుడు శ్రీ పి.వి. శేషయ్య, s/o P.D. మూర్తి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి హక్కుదారుడై యున్నాడు. సదరు ఆస్తిపై Declaration Decree కొరకు నెల్లూరు జిల్లా కోర్టు O.P. 500/2001లో శ్రీ P.V.S. ప్రసాదు, s/o శేషయ్య పై దావా వేయుయున్నారు. ప్రతివాది అయిన శ్రీP.V.S.ప్రసాదు షెడ్యూలు దాఖలాలో వున్న షావురూముల బాడుగలను వసూలు చేసుకొను చున్నారు. సదరు షావురూము లలో వున్న Tenants యిక మీదట తమ బాడుగలను పై తెలిపిన దావా O.P.No. 500/2001లో జమ చేయవలెను. అతిక్రమించిన వారిపై తగుచర్య తీసుకోబడునని తెలియజేయడ మైనది.

షెడ్యూలు

నెల్లూరు మునిసిపాలిటీ, నెల్లూరు టౌన్, ట్రంకురోడ్డు, డోర్ నం. 16/1/403 to 410 షావురూములు. హద్దులు : తూ. ట్రంకురోడ్డు, ఉ. M.G. రోడ్డు, ద. ప్రభాకీ పెండికల్లో మరియు నివేశన గృహములు, ప. Housing Coomplex

కొరుటూరుపద్మనాభయ్య BA.,BL., అడ్వకేటు, సోధన్ నగర్, నెల్లూరు

జమీన్‌రైతు

చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800 లు

దురాక్రమణ

4పేజీ తొరవ

సరఫరా నిలిపేస్తూ ఈ ప్రాంత ప్రజలకు నరకయాతన ఎలా వుంటుందో చవి చూపిస్తున్నారు విద్యుత్ శాఖాధికారులు. ఉన్నతాధికార్లు ముందుగా ప్రకటించినట్లు ప్రతినిత్యం మూడుసార్లు ఆరుగంటల కోతకు తోడు పదిసార్లకు తగ్గకుండా కోత విధిస్తున్నారు. రాత్రివేళల్లో కోత మరీ అధికమవ్వడం వల్ల వెంకటేశ్వరపురం, జనార్దనరెడ్డి కాలని, గిరిజనకాలని, సాలుచింతల, పడుగుపాడు ప్రజలు లబోదిబో మంటున్నారు. ఈ ప్రాంతంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు, మధ్యాహ్నం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు అధికారిక కోత విధిస్తున్నారు. ఈ కోతకు తోడు రాత్రి 9గంటల నుంచి వేకువజాము 4గంటల వరకు తక్కువ కాకుండా కనీసం పదిసార్లు కోత విధిస్తున్నారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో విపరీతంగా వున్న దోమల దెబ్బకు విద్యుత్ కోతతోడై ప్రజలల్లాడిపోతున్నారు. విద్యుత్ సరఫరా ఆగిపోతే పడుగుపాడు సబ్‌స్టేషన్‌లో అడిగితే కోవూరు ఎన్‌టిఎస్‌లో అడగమని చెబుతున్నారు. వారిని ప్రశ్నిస్తే తమకేమి తెలియదని సమాధానమిస్తున్నారని ప్రాంతీయులు లబోదిబో మంటున్నారు. వెంకటేశ్వరపురం ప్రాంత ప్రజలపై విద్యుత్ శాఖాధికారులు శీతకన్ను ప్రదర్శించక కోత వేళలు తగ్గించాలని కోరుతున్నారు.

పెన్నాబ్రిడ్జిపై పేరుకపోయిన చెత్త

నెల్లూరు పెన్నాబ్రిడ్జిపై మట్టి, చెత్త పేరుకపోయింది. ఖాళీ ప్రదేశం



నెల్లూరు చెరువు వద్ద బోటు షికారును ప్రారంభిస్తున్న సమాచార మంత్రి నేదురుమల్లి చంద్రమోహన్‌రెడ్డి, ప్రక్కన ఎమ్మెల్యే వివేకా, గోపాలకృష్ణయ్య చౌదరి, సందానిబాషా, జెసి. రావత్, ఛైర్మన్ అనురాధ వున్నారు.

కావడంతో గాలివీచినప్పుడు ఆ చెత్త చెదారం లేచి వాహనాలతోపాటు, నడచి వెళ్తున్న వారి కళ్లలో పడుతుంది. జాతీయ రహదారుల శాఖ నిర్వహణలో వున్న ఈ బ్రిడ్జి ప్రతిరోజూ శుభ్రం చేసేందుకు కొంత మంది వుద్యోగులను నియమించి వున్నా, వారు ఏనాడు ఈ పనిచేసిన పాపాన పోలేదు. మునిసిపాలిటి కూడా ఈ బ్రిడ్జి గూర్చి పట్టించుకోవడం లేదు. దీని వల్ల బ్రిడ్జి దాటేలోగా ద్విచక్రవాహనాలు, పాదచారుల వాళ్లంతా మట్టి, మసాణం నిండిపోయి రూపుమారిపోతోంది.

నీరు-మీరుకు 2కోట్లు!

జిల్లాలో నీరు - మీరు కార్యక్రమం చేపట్టేందుకు అడ్వాన్స్‌గా 2కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. 2తేది జిల్లా అధికార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ అనంతరాము సమాధానాలు చెప్పారు. జిల్లాలో నీరు - మీరు క్రింద 916లక్షల వ్యయంతో 4552 పనులు పూర్తి చేశాం. 48.85 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించి 7.13లక్షల పని దినాలను కల్పించినట్లు వివరించారు. పనికి ఆహార పథకం కార్యక్రమంలో 70,579 మెట్రిక్ టన్నుల బియ్యం విడుదల కాగా వాటిని పంపిణీ చేశామని, 26,650 పనులు మంజూరు కాగా 13,688 పూర్తి చేసినట్లు చెప్పారు. జిల్లాకు ప్రభుత్వం అదనంగా కేటాయించిన 21,600 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని త్వరలో విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి భాస్కర్, సిపిఓ సత్యనారాయణ, జడ్పీ సిఇఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఎస్‌ఇలు ఇందిరారెడ్డి, రామచంద్రరావు పాల్గొన్నారు.

వర్ధమాన సమాజం ఉగాది సంబరం

చిత్రభాను ఉగాది సంబరాన్ని నెల్లూరు వర్ధమాన సమాజం 13తేది టౌన్‌హాల్‌లో నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా సాయంత్రం ఆరు గంటలకు చక్కిరాల శ్రీనివాసులు పంచాంగ శ్రవణం కావిస్తారు. అనంతరం విద్వాన్ మాచిరాజు శివరామరాజు నేతృత్వంలో అష్టావధానం జరుగుతుంది. పృచ్ఛకులుగా కోట రాజశేఖరావధాని, ఊరిబిండి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉడాలి నరసింహశాస్త్రి, ఎర్రంరెడ్డి శ్రీపతిరెడ్డి, డి.వి.శ్రావణ్‌కుమార్, వెంకట రత్నయ్య చౌదరి, చీమకుర్తి వెంకటేశ్వరరావు, సీతారామశాస్త్రి పాల్గొంటారు. కార్యక్రమానంతరం కవులను వంటేరు వెంకటకృష్ణారెడ్డి సన్మానిస్తారు. ఈ సందర్భంగా టౌన్‌హాల్ పరిసరాలయంలో ఆరంబాకం రాజసింహ గీచిన చిత్రపటాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు సమాజం అధ్యక్ష, కార్యదర్శులు వెంకురెడ్డి, రామసుబ్బారెడ్డి చెప్పారు.

వారసత్వం

4వ పేజీ తొరవ

చిట్టిబాబు కపాడిపాళెంలో అద్దె ఇల్లు తీసిచ్చి సహకరించారు. ఈ సమాచారం తెలుసుకొని అప్పటి ఎస్పీ రమణమూర్తి ఐడి పార్టీ పోలీసులు దాడిచేసి వారి వద్ద కొంత విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రి దొరకడంతో అరెస్ట్ చేసి టాడా చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఏడాదిపాటు ఈ ముగ్గురూ జైలులోనే వున్నారు. ఏడాది తర్వాత కండిషన్ బెయిల్ మీద బయటకు వచ్చాక కమలోసింగ్ గుంటూరులో మొబిలైల్ షాపు పెట్టుకొన్నారు. చిట్టిబాబు మత్స్యకారుల అభివృద్ధి కోసం ఒక స్వచ్ఛంద సంస్థ స్థాపించి నడుపుతున్నారు. అనిల్‌కుమార్ మాత్రం బెయిలుపై విడుదలయ్యాక అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. కమలోసింగ్, చిట్టిబాబులు తమపై అనవసరంగా టాడా చట్టం ప్రయోగించారని, విచారణ జరిపి విముక్తి కల్గించాలని ముఖ్యమంత్రికి పెట్టుకొన్న వినతిపత్రంపై రహస్య విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం టాడా కేసుల్లో వుండి మంచి జీవితం గడుపుతున్న వారిని ఈ కేసుల్లో నుంచి విముక్తి కల్గించాలని చాలా వరకు వాస్తవ విచారణలు జరిపింది. రాష్ట్రంలో 547 మందిపై టాడా కేసులు నమోదు చేసి వుండగా ఈ మధ్య 533 మందిపై ఈ కేసులు ఎత్తివేసింది. మిగిలిన 14 మందిపై పోటా చట్టం క్రింద మళ్లీ ప్రత్యేక కేసులు నమోదు చేశారు.

అమ్మపాత్ర

9వ పేజీ తొరవ

విషయమే ఎక్కువగా వుంటున్నదట. సల్మాన్‌కు, ఐశ్వర్య బాగా దూరమైతే దియా, అమృతలలో ఎవరు దగ్గరౌతారో?

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

ఒక బృందానికి నాయకుడుగా ఎదిగి ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొని చేసిన ఫైటింగులు చూడతగినవి. తన నటనా శక్తితో ప్రధానమైన ఆది పాత్రను చిత్రానికి వెన్నెముకగా తీర్చారు ఎన్టీఆర్.

కీర్తి చావ్లా తన అర్ధనగ్న శరీరంతో ప్రేక్షకులను అలరించింది. నాగిరెడ్డి పాత్రధారి బలమైన విలనీయం చూపాడు.

కథ కంటే కథనంలో తాజాదనం కనిపిస్తుంది. దర్శకుడు చిత్రం మొదటి భాగాన్ని కాలేజీ అల్లరిలో వినోదంగాను, రెండవ భాగాన్ని యాక్షన్ ఎమోషన్ సన్నివేశాలతో పట్టుగా నడిపించాడు. పరుచూరి బ్రదర్స్ మాటలు బాగున్నాయి. మణిశర్మ సంగీతం కమ్మగా వుంది.

సినిమా

9వ పేజీ తొరవ

దంపతులు ఈ కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించారు. తనకు తమిళ చిత్రపరిశ్రమ చేసిన సన్మానం పద్మశ్రీ కన్నా గొప్పదని మనోరమ ఆనందంగా చెప్పారు.

సిఎల్‌పి

2వ పేజీ తొరవ

పెద్దలకే కాదు - క్రింది స్థాయి



గూడూరులో ఓనాటికీ గ్రామీణ బ్యాంకు కొత్త భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు, ప్రక్కన బ్యాంకు ఛైర్మన్ తీపాల, కలెక్టర్ అనంతరాము, ఆర్డీఓ సుబ్రహ్మణ్యంరెడ్డి, తదితరులున్నారు.

కార్యకర్తలలోనూ విశ్వాసం నశించింది.

ఈ కమిటీలో ఎవరెవరు సభ్యులన్న విషయం ఇంకా వెల్లడి కాలేదు. ఆ పేర్లు వెలికి వస్తే తప్ప, కమిటి నియామక ఉద్దేశం ఏమిటో అర్థం కాదు.

క్లూ టీమ్

4వ పేజీ తొరవ

దీని మూలంగా నేరస్తులను సులభంగా పట్టుకోవచ్చు. ఈ క్లూస్ టీమ్‌కు ఎఎస్‌ఐ ఎ.వెంకటేశ్వర్లు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. క్రైం టెక్నీషియన్‌గా హెడ్ కానిస్టేబుల్ వై.రవీంద్రబాబు, వీడియో గ్రాఫర్‌గా హెడ్‌కానిస్టేబుల్ కె.రాజు, ఫోటోగ్రాఫర్‌గా నిరంజన్, మరో ఇద్దరు వేలి ముద్రల సేకరణ నిపుణులు సభ్యులుగా వుంటారు. ఈ క్లూస్ టీమ్ కోసం మారుతీ వ్యాన్ కూడా ఎస్పీ బ్యంగ్లాలో సిద్ధంగా వుంది.

అల్లూరు

2వ పేజీ తొరవ

అల్లూరు రైతులకు ప్రధాన సాగునీటి సరైన చాకిరేవు కాలువ క్రింద వుండే పిల్ల కాలువలు, పులక కాలువల మరమ్మత్తులకు పన్నెండున్నర లక్షలు వ్యయం చేసినట్లు బియ్యం తీసుకొన్నారు. ఒక్కొక్క పనికి లక్షా పాతికవేల లెక్కన పది పనులు సృష్టించారు. కాని ఒక్క కాలువలోనూ తుంగ గడ్డలు కూడా పెరకలేదు.

జువ్వలదిన్నె రోడ్డు ప్రక్కన అక్కడక్కడా పతులు త్రవ్వి మట్టిలోడి పది లక్షల రూపాయల బిల్లు దండుకున్నారు. అల్లూరు స్వాంపు ప్రాంతంలో పడిన గండ్లు, వాన నీటి వరవలను పూడ్చే నెపంతో, గండికి 30వేల వంతున మరొక 10లక్షలు స్వాహా అయ్యాయి. రెండు ట్రాక్టర్ల మట్టి తోలితే చక్కబడే చిన్న చిన్న గండ్లు ఇవి. ఈ పనులన్నింటినీ పొదుపులక్ష్మి మహిళల పేర్లతో జరిపించడం విశేషం.

నార్తుమోపూరు, భట్రకాగొల్లు, గ్రద్దగుంట గ్రామాలకు కొండ్రెడ్డి రంగారెడ్డి గారు ఇర్రిగేషన్ పనుల పేరిట 20లక్షల వరకు సర్దుకున్నారని అగుడుగా వుంది. కాగితాల మీద మాత్రమే జరిగిన పనులివి. అల్లూరు చెరువుది మరీ ఘోరం. కేవలం కట్ట అంచున వుండే తూటాకును కొడవళ్లతో కోయించి, కట్ట మీద నాలుగు తట్టల మట్టి చల్లి 20లక్షల బిల్లు వ్రాయించారట. గోగులపల్లిలోనూ అదే జరిగినట్లుంది. ఆములూరు, వీరంగుంటలలో మాత్రం పనులు జరిగిన దాఖలాలు కన్పిస్తున్నాయి. వారెవరో వెర్రిబాగులవాళ్లుగా వున్నట్లున్నారు. పురిణి గ్రామంలో పనులు తూతూ మంత్రం; అల్లూరుకు బియ్యం వచ్చే స్టాక్ పాయింట్‌లోని వాటిని అమ్మేసి, పనులు జరిపినట్లు, రికార్డు వ్రాయించుకున్నారట వెంకురెడ్డి, షేక్ సయ్యద్ అనే ఆ గ్రామ తెలుగువీరులు!

ఆదాల ప్రభాకరరెడ్డి అందరు ఎమ్మెల్యేల వలె పర్సంటేజీలు, కాంట్రాక్టు పనులు ఆశించే రాజకీయవాది కాదు. తన జేబులో డబ్బుతో రాజకీయం చేసే నేత. అటువంటి బోటి తెలుగుదళం ఈ పథకాన్ని ఇంత పచ్చిగా పీల్చి పిప్పి చేసి పారేసిందంటే ఇక జిల్లాలోని తతిమా గ్రామాలలో ఎంత ఘోరంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి ఎం.వెంకయ్యనాయుడు ఈ పథకంపై పెద్ద పెద్ద ఆశలు పెంచుకుని వున్నాడు. ఆయన స్వంత ఆలోచనల్లో నుంచి పుట్టిన పథకమిది. అడిగిన వాడికి అడిగినంత బియ్యం లారీలకెక్కించి పంపించాడు. ప్రభాకరరెడ్డి వంటి నిజాయితీపరుడైన రాజకీయవాది వున్న చోట్ల; రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన గ్రామాలలోనే ఈ పథకం ఇట్లా నీరు గారిపోయిందంటే - ఇక బీహారు వంటి రాష్ట్రాలలో దీని దుర్గతి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

ఇల్లు బాడుగకు

శ్రీ రాజరాజేశ్వరి గుడి వెనుక (పోస్టల్ కాలనీ మొదటి క్రాసురోడ్డు), అన్ని వసతులు గల ఇల్లు. వివరములకు అదే ఇంటి మిద్దెపైన సంప్రదించగలరు.

ఫోన్: 331421

శ్రీ కృష్ణ అఖండానంద ఆశ్రమం, లేగుంటపాడు

2002 ఏప్రిల్ 15 తేది భగవాన్ శ్రీశ్రీ రమణమహర్షి వారి 52వ ఆరాధన మహోత్సవము జరుగును.

ఈ కార్యక్రమునలో భక్తులందరూ విలివిగా పాల్గొని, భగవాన్ కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

... ఆశ్రమ కమిటీ

Registered : RN 1156 / 57

No. Plg. / RNP / 52 / 8 / 2000

జిల్లావార్తలు

5వ పేజీతో తొరవ

చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అజ్ఞానం, పేదరికం, ఆర్థిక ఇబ్బందుల్లో వున్నవారికి, ముఖ్యంగా గ్రామీణులకు న్యాయ సహాయం అందాల్సి వుందన్నారు. చూరు నీళ్ల తగాదాలు, వయసుడిగిన వారి విడాకుల కేసులు వేల సంఖ్యలో కోర్టుల్లో మగ్గుతున్నాయన్నారు. వేదికలో న్యాయమూర్తులు ఎం.రామచంద్రయ్య, ఎం.వెంకటరమణ, రామలింగారెడ్డి, సత్యనారాయణ, శ్రీధర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రమణమహర్షి ఆరాధనోత్సవం

కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని శ్రీకృష్ణ అఖండానంద ఆశ్రమంలో భగవాన్ రమణమహర్షి 52వ ఆరాధన మహోత్సవం ఏప్రిల్ 15తేది జరుగుతుంది. ఆ రోజు ఉదయం నిత్యానందతీర్థ ఆధ్వర్యంలో భగవద్గీతా పారాయణం, శ్రీహరిస్వామి నేతృత్వంలో భజన కార్యక్రమం, నామ సంకీర్తన కార్యక్రమాలు జరుగుతాయి. 11గంటలకు మహర్షికి పూజచేసి, మధ్యాహ్నం 12గంటలకు కర్పూర హారతి, తీర్థప్రసాద వినియోగం చేస్తామని నిర్వాహకులు చెప్పారు.

చెట్టుపై నుంచిపడి గీత కార్మికుని మృతి

తోటపల్లిగూడూరు మండలం వరిగొండ గ్రామంలోని కొనగల సీనయ్య (37) గీత కార్మికుడు ఆదివారం రాత్రి తాటిచెట్టుపై నుంచి క్రింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. గీత కార్మికునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

ఉచిత దంతవైద్య శిబిరం!

బుచ్చిరెడ్డిపాళెంలోని స్టైల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో 7తేది ఉచిత దంతవైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఎం.డి. డాక్టర్ జి.కిరణ్‌తో పాటు, స్టైల్‌లోని పంటి డాక్టర్లు రామిరెడ్డి, కవితారెడ్డి, గాంధీ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇస్తారు.

పొదలకూరు మార్కెట్‌లో నిలువు దోపిడీ!

పొదలకూరులోని కూరగాయలు, మాంసం మార్కెట్‌లోని వ్యాపారస్తులు వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కూరగాయల మార్కెట్‌లో అన్ని కూరగాయల ధరలు నెల్లూరు మార్కెట్‌లోని ధరలకు రెట్టింపు అమ్ముతున్నారు. దీనికితోడు తూకంలోనూ ప్రజలను మోసగిస్తున్నారు. మాంసం మార్కెట్‌లో కిలోకు 200 గ్రాములు తక్కువ తూస్తున్నారు. పొట్టేలు, గొర్రె మాంసంలో మేక మాంసాన్ని కల్తీ చేస్తున్నారు. పంచాయతీ అధికారులు గానీ తూనికల కొలతల శాఖాధికారులు గానీ వ్యాపారస్తుల వద్ద లంచాలు మెక్కి ఈ విషయాలేవీ పట్టించుకోవడం లేదు.



శాసనసభ్యుల క్రీడోత్సవాల్లో ఛాంపియన్‌గా నిలిచి స్వీకరి ప్రతిభా భారతి నుంచి ట్రోఫీనందుకొంటున్న కావలి ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి. మధ్యలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా వున్నారు.

వెంకటగిరిలో ఏకపాత్రాభినయ పోటీలు

వెంకటగిరిలో నటుడు కె.సి.రావు స్మారక ఆరవ వార్షిక రాష్ట్ర స్థాయి పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, ఏకపాత్రాభినయ పోటీలు ఈ నెల 21తేది జరుగుతాయి. 18 సంవత్సరాల పైబడిన స్త్రీ, పురుషులు పోటీలో పాల్గొనవచ్చు. పాత్రను 15 నిమిషాల్లోగా ప్రదర్శించాలి. పోటీలో పాల్గొనదలచిన వారు దరఖాస్తులను కె.చెంచుకృష్ణయ్య, కన్వీనర్ కెసి.రావ్ స్మారక పోటీలు, బండెల దొడ్డివీధి, వెంకటగిరి చిరునామాకు పంపవచ్చు.

రాపూరు పోలీస్ స్టేషన్ ప్రారంభం

రాపూరులో 12లక్షల వ్యయంతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను గుంటూరు రేంజ్ డిఐజి వినయరంజన్‌రే 5తేది సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి, వెంకటగిరి సిఐ రజనీకాంతరెడ్డి, ఎస్ఐ ఖాసిం, మైత్రీ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్.ఆర్.ఛానల్ ప్రేక్షకులకు
శుభవార్త

కేబుల్ టీ.వి.రంగంలో నవశకానికి నాంది పలికి
వినూత్న ప్రసారాలను అందిస్తూ, అలరిస్తున్న
ఆర్.ఆర్.ఛానల్ మరో సంచలనం,

STAR SPORTS, ESPN

ఛానళ్ళను ప్రసారం చేస్తుంది.
త్వరలో మరెన్నో సంచలనాలను మీ నట్టింట్లో
ప్రసారం చేయబోతోంది. ఆనందించి,
ఆశీర్వదించండి.
ఇక ఆలస్యమెందుకు....
ఆర్.ఆర్.ఛానల్ కనెక్షన్ పొందేందుకు
మీ స్థాంత ఆపరేటర్‌ను సంప్రదించండి.

RR CHANNEL

మీ
కె.వి.రాఘవరెడ్డి
రాధాకృష్ణ టవర్స్, నెల్లూరు. ఫోన్ : 346674.

నెల్లూరు ప్రజలకు
శుభవార్త !



అత్యాధునిక డిజిటల్ సాంకేతిక
పరిజ్ఞానం, ఆప్టిక్ ఫైబర్‌తో పట్టణమంతా
కేబుల్ ప్రసారాలను వినూత్న రీతిలో
విస్తరించిన ఆర్.ఆర్.ఛానల్ ఇకపై
నెల్లూరు పట్టణంలో జరిగే వివాహ
శుభకార్యములు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక
కార్యక్రమాలు, స్కూల్స్ మరియు కాలేజి
వార్షికోత్సవాలు ఆన్‌లైన్ పై లైవ్
ప్రోగ్రామ్స్‌గా ప్రసారం చేయబడును.

సంప్రదించండి
ఆర్. ఆర్. ఛానల్
ఎ.సి. స్టేడియం, దర్గామిట్ట, నెల్లూరు.
ఫోన్స్ - 346674, 349044

RR CHANNEL

YOUR VISION IS OUR MISSION

నీటిశుక్లాలు, నీటికాసులు స్క్రీనింగ్ (పరీక్షలు) ఉచితే క్యాంప్

మీకు తెలుసా?

మీకు 40 సం.లు దాటినట్లయితే మీకు తెలియకుండానే మీ కంటిలో నీటి కాసులు, నీటి శుక్లాలు వచ్చే అవకాశముంది. దీని వలన మీకు కంటి చూపు సన్నగిల్లే అవకాశం వుంది.

అందుకని 07.04.2002 ఆదివారం
ఉ. 9.00 గంటల నుండి 2.00 గంటల వరకు

లలిత 'ఐ' హాస్పిటల్

15/246, తిక్కన టెలిఫోన్ భవన్ రోడ్డు, బృందావనం, నెల్లూరు. ఫోన్ : 331961



డా. ఎ. జయచంద్రారెడ్డి
DD Dip. NB (Ophw) F.I.C.O. FRCS(Ed)
ప్రఖ్యాత కంటివైద్యనిపుణులు

ప్రఖ్యాత కంటివైద్య నిపుణులు
డా. ఎ. జయచంద్రా రెడ్డి, F.R.C.S.,
గారిచే ఉచిత కంటి పరీక్షలు, అవగాహన సదస్సు
మరియు కంటి లోపల (I.O.P.) ఒత్తిడిని మరియు
అవసరమైన వారికి కంప్యూటరైజ్డ్ ఆటోమేటెడ్
పేరిమీటర్ అను పరికరముతో కంటి పరీక్షలు చేసి
ఉచితముగా మందులు ఇవ్వబడును.
అరుదైన ఈ సదవకాశాన్ని
సద్వినియోగపరచుకొనగలరు



డా. బి. శివప్రసాద్ రెడ్డి
M.S., D.O.,
ప్రఖ్యాత కంటివైద్యనిపుణులు

గమనిక : ప్రతిరోజు మా హాస్పిటల్ నందు ఫ్యాకో సర్జరీ (కుట్లు లేకుండా)
(With Foldable I.O.L. Implantation) నిర్వహించబడుచున్నవి.
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి, ఫోన్ : 331961

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 091-861-327354. Offset Printing at Zaminryot Press, Nellore.